RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



06 జూన్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:6

# ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

## కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆమోదం

## 317 జీవోపై కీలక నిర్ణయం

## తెలంగాణా క్యాబినేట్ నిర్ణయాలు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు.

**పెండింగ్ బిల్లుల చెల్లింపుపై...**

తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను టీజీఐఐసీకి బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్ఛేంజ్ సెస్ అమలు చేయాలని మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కి ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రతతో సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఉద్యోగులకు ఒక డీఏ, ప్రతి నెల రూ.700కోట్లతో ఉద్యోగుల



పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. రూ.23వేల కోట్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది.

కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆమోదం జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు.

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది.

ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

**రేపు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి రేపు (శుక్రవారం) పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు.

**317 జీవోపై కీలక నిర్ణయం: భట్టి విక్రమార్క**

ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఒక డీఏ వెంటనే ఇస్తామని మాటిచ్చారు. మరో డీఏ ఆరు నెలల తర్వాత ఇవ్వాలని కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు. హెల్త్ కార్డ్‌ల కోసం సీఎస్ చైర్మన్‌గా ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ప్రతినెల రూ. 700 కోట్లు చెల్లించాలని నిర్ణయించామని వెల్లడించారు. ఉద్యోగుల 12.5 నియమాకానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులను తిరిగి సర్వీస్‌లోకి తీసుకోవద్దని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. డీపీసీ రెగ్యులర్‌గా జరిపి ప్రమోషన్స్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన ఉద్యోగుల బదిలీలు రద్దు చేసి పాత స్థానాల్లోకి తీసుకువస్తామని ప్రకటించారు. అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలకు పెంచామని తెలిపారు. 317 జీవో బాధితుల సమస్య పరిష్కరిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఇథనాల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

## రైతులను వెంటనే విడుదల చేయాలి,సీపీఐ (ఎం) డిమాండ్

గద్వాల జిల్లా రాజోలిమండలం పెద్దదన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న 60 మందిని అక్రమంగా అరెస్ట్ చేసి, 12 మందిని రిమాండ్‌కు పంపడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ కంపెనీ నిర్మాణానికి తీసుకున్న భూమికి సమీపంలో ప్రభుత్వం దళితులకిచ్చిన భూములు మరియు ఇంటి స్థలాలు ఉండడం వల్ల వివిధ రకాల కాలుష్యం ఏర్పడుతందని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నెలల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. గ్రామసభల తీర్మానం, గ్రామపంచాయితీ అనుమతి లేకపోయినా కంపెనీ యాజమాన్యం జేసీబీలు, టిప్పర్లు, కంట్కెనర్లతో పాటు, బయటినుండి కూలీలను తెచ్చి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. దీన్ని వ్యతిరేకించిన రైతులపై, మహిళలు, ప్రజలపై పోలీసులు లాఠీఛార్జీచేసింది. స్థానికంగా రైతుల, ప్రజల ఆమోదం లేకుండా, వారి అనుమతి లేకుండా పరిశ్రమను ఏర్పాటు చేయడం సరైంది కాదు. ఎన్నికల సమయంలో ఇథనాల్ కంపెనీని ఏర్పాటు చేయబోమని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. తక్షణమే రిమాండ్ చేసిన వారిని విడుదల చేసి, అక్రమంగా బనాయించిన కేసులన్నింటినీ ఎత్తివేసి, ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**రెవెన్యూ సదస్సులను శాంతియుతంగా జరపాలి...**

యేళ్ళ తరబడి అధికారుల చుట్టూ తిరిగినా తమ భూసమస్యలు పరిష్కారం కాకపోవడంతో చలామంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ రెవెన్యూ సదస్సులో తమ సమస్య చెప్పడానికి వచ్చిన వృద్దరైతు అల్లెపు వెంకటిని మెడపట్టి గెంటేసిన పోలీస్ అధికారిని సస్పెండ్ చేసే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, ఘర్షణలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిపి, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం’ వేళ సిందూరం మొక్క నాటిన: ప్రధాని మోది




ఢిల్లీ,జూన్5ఆపరేషన్ సిందూర్?'ను గుర్తు చేస్తూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ సిందూరం మొక్కను నాటారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. గురువారం తన అధికారిక నివాసానికి సమీపంలోని భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్‌లో మొక్క నాటి ఏక్ పేడ్ మా కే నామ్ ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. దేశంలోని ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడి, పచ్చదనాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్య పేరు ‘ఆపరేషన్ సిందూర్’. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు సిందూరం మొక్కను నాటడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రత్యేకంగా హాజరయ్యారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా కూడా పాల్గొన్నారు.

‘ పేడ్ మా కే నామ్ ప్రచారం ద్వారా 700 కి.మీ మేర విస్తరించి ఉన్న ఆరావళి పర్వతశ్రేణులను హరితభరితం చేయాలనేది మా లక్ష్యం. ప్రజలతో మొక్కలు నాటించి ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్టును బలోపేతం చేయడమే మా సంకల్పం. ఆరావళి పర్వతశ్రేణులు ఈ భూమిపైనే అత్యంత ప్రాచీనమైనవి. ఇవి గుజరాత్, రాజస్థాన్, హరియాణా, దిల్లీలలో విస్తరించి ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఈ పర్వతశ్రేణులు సంక్షోభాన్ని చవిచూస్తున్నాయి. పర్యావరణపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆయా సవాళ్లను అధిగమించేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. ఆరావళి పరిధిలోని ప్రాంతాల ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంచేందుకు మా ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. రాబోయే రోజుల్లో ఈ అంశంపై ఎక్కడికక్కడ స్థానిక అధికార యంత్రాంగాలతో కలిసి పనిచేయబోతున్నాం. జల వ్యవస్థల నిర్వహణను మెరుగుపర్చడం, ఇసుక తుఫానులకు నిరోధించడం, థార్ ఎడారి తూర్పు వైపుగా విస్తరించకుండా నిలువరించడం వంటివన్నీ చేయబోతున్నాం” అని పేర్కొంటూ ప్రధాని మోదీ ఒక ట్వీట్ చేశారుఆ పండ్లలోని గింజలతో సిందూరం తయారీమన అందరికీ సిందూరం తెలుసు. కానీ సిందూరం తయారీ ప్రక్రియ గురించి తక్కువ మందికే తెలుసు. భారత సంస్కృతిలో సిందూరాన్ని అత్యంత పవిత్రమైన పదార్థంగా భావిస్తారు. వివాహ బంధానికి, అంకితభావానికి, త్యాగనిరతికి, శక్తికి ప్రతీకగా సిందూరాన్ని పరిగణిస్తారు. కెమేలియా అనే చెట్టుకు కాసే ఎర్రటి పండ్లలోని చిన్నచిన్న గింజల నుంచి సిందూరాన్ని తయారు చేస్తారు. కెమేలియా చెట్ల పండ్లలోని గింజలను వేరు చేసి రుబ్బితే సహజమైన సిందూరం రెడీ అవుతుంది. మార్కెట్లో మనకు లభించే సిందూరంలో వివిధ రసాయనాలు, రంగులను కలుపుతారు. వాటిలో కొన్ని విషపూరితమైనవి కావచ్చు. సహజ సిద్ధంగా తయారు చేసే సిందూరాన్ని వినియోగిస్తేనే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.సిందూరం తయారీ విధానమిదీకెమేలియా చెట్టుకు పండ్లు గుత్తులు గుత్తులుగా కాస్తాయి.ఆ పండ్లు మొదట్లో ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అవి పండగానే ఎరుపు రంగులోకి మారుతాయి.పండిపోయిన కెమేలియా చెట్టు పండ్లను రైతులు సేకరిస్తారు.ఆ పండ్ల లోపల ఉండే గింజలను బయటికి తీస్తారు.

ఆ గింజలను గ్రైండింగ్ చేయించి పొడిగా మారుస్తారు.

సంప్రదాయ పద్ధతుల్లో తయారు చేసే సిందూరానికి పసుపు, పటిక, సున్నం,ఇతర మూలికా పదార్థాలను కలుపుతారు. ఇవన్నీ సురక్షితమైనవే.సిందూరం మొక్కను ఎలా నాటాలో తెలుసా?“కెమేలియా మొక్కను రెండు పద్ధతుల్లో నాటొచ్చు. విత్తనాలను నాటడం మొదటి పద్ధతి. నేరుగా కెమేలియా మొక్కను నాటడం రెండో పద్ధతి. ఈ మొక్క ఇంటి పెరటిలో సులభంగా పెరగదు. ఎందుకంటే దీనికి వేరే రకమైన వాతావరణం అవసరం. అతిగా నీళ్లు పెట్టినా, ఎరువులను వేసినా ఈ మొక్క చనిపోతుంది. ఒకవేళ మరీ తక్కువగా నీరు, ఎరువులు అందించినా అది ఫలాలను ఇవ్వదు. ఒక కెమేలియా మొక్క ఒకేసారి ఒకటిన్నర కిలోల సిందూరం పండ్లను ఇస్తుంది. కెమేలియా చెట్టు 20 నుంచి 25 అడుగుల పొడవు పెరుగుతుంది” అని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (%వీజణ%) ఉద్యానవన శాఖ మాజీ డైరెక్టర్ ఎస్‌పీ సింగ్ వివరించారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలి

# తెలంగాణా కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**గాంధీభవన్‌లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సమీక్ష సమావేశం

టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం

ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నాయకులు హాజరు

ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మట్లాడుతూ

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలి

పథకాల ప్రభావం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తుంది

ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని రాబోయే ఎన్నికల్లో అనుకూలతగా మలచుకోవాలి

పార్టీ నేతలంతా సమన్వయంతో పనిచేయాలి

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మట్లాడుతూ



ప్రభుత్వ పథకాలను ప్రజలకు సూటిగా వివరించండి

సీనియర్లు - జూనియర్లు సమన్వయంతో ముందుకెళ్లాలి

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయండి. అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జులు ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాసమస్యలు దృష్టికి తీసుకువచ్చి నపుడుసమస్యలుపరిష్కారమయ్యేదిశగా ప్రజాప్రతి నిధులు పనిచేయాలి.

దేశాన్నిఆశ్చర్యపరిచేవిధంగాపథకాలు అమలవుతున్నాయి

కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యం పంపిణీ, భూ భారతి పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు మొదలగు కార్యక్రమాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ వినోద్ కూమార్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది.

ప్రజాబలం

06 జూన్ 2025 శుక్రవారం

# స్వదేశీ నినాదం దేని కోసం?

“ఆత్మశుద్ధి లేని యాచారమదియేల? భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా? విశ్వదాభిరామ వినురవేమ”. ఏనాడో వేమన చెప్పిన ఈ పద్య తాత్పర్యాన్ని పెడచెవిన పెట్టడమే కాదు, “ఆచరించనిదే ఆడంబర మదియేల, అనుసరిం చనిదే యట్టి ప్రచార మదియేల” అని చెప్పించుకునే స్థితిలో నేతల ప్రవర్తనలున్నవి. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఇప్పుడు స్వదేశీ వస్తువుల వినియోగంపై నేతల పెద్దపెద్ద ప్రగల్భాల ప్రసంగాలు వినిపిస్తు న్నాయి. పాపం ఈ ప్రసంగాలు నిజమనుకుని సాధారణ ప్రజానీకం సోషల్ మీడియా ఆయుధాలతో విషప్రచారానికి గురవుతున్నారు. ఈ స్వదేశీ నినాదం వినిపించే నాయకులను అడగవలసిన అనేక ప్రశ్నలు ఉన్నవి. మొట్టమొదటిది, విదేశీ వస్తువులని మన దేశంలోకి ఆహ్వానిస్తున్నది ఎవరు? విదేశీ వస్తువులు మాకు కావాలి అని ఎక్కడైనా పోరాటాలు లేదా అభ్యర్థనలు ప్రజలనుండి జరిగాయా? వస్తు సేవలను వినియోగిస్తున్న వారందరూ స్వదేశానివి వద్దు విదేశీవి మాత్రమే కావాలని ఎక్కడైనా పట్టు బట్టారా? ఇట్లాంటి మౌలిక అంశాలను వదిలిపెట్టి ”విదేశీ వస్తువులను బహిష్కరించండి, చివరికి చిన్న చిన్న వినాయకుల విగ్రహాలను కూడా విదేశాల్లో తయారు చేయబడిన వాటిని వినియోగిస్తున్నారు” అంటూ ప్రజలను ముద్దాయిలను చేసే ప్రసంగాలు అర్థరహితమైనవి. చిన్న చిన్న వినాయక విగ్రహాలు కాదు 3300 కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌గా చెప్పబడుతున్న సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని తయారు చేసింది కూడా విదేశీ సంస్థలేనన్న విషయం ప్రజలకు తెలియదనుకుంటే ఎలా? స్వదేశీ నినాదం కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఓట్లు దండుకోవడం కోసం లేదా చైనాను పరోక్షంగా విమర్శించడం కోసం చేసే కుటిల ప్రయత్నాలే తప్ప చిత్తశుద్ధి ఎక్కడా లేదు. నూతన ఆర్థిక విధానాలకు బార్లా తలుపులు తెరిచి, విదేశీ సంస్థలు తమ ఇష్టానుసారం తమ వస్తువులను ప్రపంచ మంతా అమ్ముకోవచ్చని, భారతదేశం అందరికీ ఆహ్వానం పలుకుతున్నదని చెప్పినది ప్రభుత్వాలా లేక ప్రజలా? ఇప్పటికి కూడా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ)దకి అర్రులు చాస్తూ ఆహ్వానిస్తున్నది ప్రజలా, ప్రభుత్వాలా? భారతదేశంలో తయారైన సి విటమిన్ ట్యాబ్లెట్లు కూడా అమెరికా హెచ్చరిస్తే ఇక్కడ అవసరాలను ఏమాత్రం అంచనా వేయకుండా అమెరికాకు ఎగుమతి చేసింది ప్రభుత్వాలా, ప్రజలా? ఈరోజు విదేశీ నిల్వలు దేశాల ఆర్థిక పటిష్టతకు ఆనవాళ్లుగా మారిపోయాయి. ఈవిదేశీ నిల్వల కోసం ఆరాటపడుతున్నది ప్రజలా ప్రభుత్వాలా? ”డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్” అనుమతిలేనిదే విదేశీ వస్తువుల దిగుమతి జరుగుతుందా? ”డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్” వారి అనుమతి లేనిదే విదేశీ వస్తువుల దిగుమతిపై నియమ నిబంధనలు రూపొందించ పడుతున్నాయా? వాటి నాణ్యతను అవసరాన్ని ధ్రువీకరిస్తున్నది ఈ డీజీఎఫ్‌టీ కదా? మారిన పరిస్థితుల్లో ఆన్‌లైన్ వ్యాపారాలు పెరగడం వల్ల ”అంతర్జాతీయ ఆన్‌లైన్ సప్లింగ్ స్టోర్స్”ని ఏర్పాటు చేసింది భారతదేశ ప్రభుత్వమా లేక ప్రజలా? ఇలాంటి వ్యాపార అభివృద్ధి కోసం ”ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్” స్థాపించింది మన ప్రభుత్వం కాదా! దీనికోసం”ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్” అనే సంస్థను ఏర్పాటుచేసింది మన ప్రభుత్వమేగా! వీటన్నిటినీ మించి కస్టమ్స్ డిపార్ట్మెంట్ ప్రభుత్వానికి రావాల్సిన నిధుల కోసం ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వ్యవహారాలను చక్కబెట్టడం లేదా? ప్రభుత్వాలు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాల్సిన దుస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశానికి ఎవరైనా, ఏవైనా వస్తువులను పంపించాలంటే అనేక షరతులు విధిస్తూ, టారిఫ్ పెంచుతూ గెంతులు వేస్తున్నాడు. వాటిని కాదనలేని స్థితిలో చాలా దేశాలతో పాటు భారత్ కూడా ఉన్నది. అనేక వస్తువులను దిగుమతి చేసుకోనిదే పూట గడిచే పరిస్థితి లేని పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా దేశాల పరిస్థితి ఉన్నది.

భారత దేశంనుంచి అనేక వస్తువుల మరియు సేవల ఎగుమతి మనం అనుమతించే దిగుమతులపై ఆధారపడి ఉన్నది. చమురు దిగుమతి చేసుకోనిదే దీపం వెలిగే పరిస్థితి లేదు. అది విదేశీ వస్తు కదా అని నిషేధించగలంమా? మేక్ ఇన్ ఇండియా పేరు మీద భారత వాయుసేనకు,మిలిటరీకి ఉపయోగపడే యుద్ధ సామాగ్రిని పదేళ్లలో మనం పెంచుకోవాలని పూనిన ప్రతిజ్ఞలన్నీ ఏమైనట్లు? తాజాగా కూడా రఫేల్ యుద్ధ విమానాల కోసం ఫ్రాన్సుకి దరఖాస్తు పెట్టుకోవాల్సి వచ్చింది? ఇలా చేయమని ప్రజలెవరైనా కోరుతున్నారా? పాలనుండి మొదలు బీఫ్ వరకు, గోధుమల నుండి మొదలు కాటన్ వరకు, పువ్వుల నుండి మొదలు చేపల వరకు అనేక ఆహారపదార్థాలను ఎగుమతి చేస్తున్నాం. అదే సందర్భంలో వ్యవసాయోత్పత్తులను ఉండి మొదలు కర్మాగారాలకు అవసరమయ్యే పారిశ్రామిక ఉత్పత్తులను దిగుమతి చేసు కోవాల్సిన పరిస్థితి కూడా ఉన్నది. సాంకేతికత పెరిగిన తర్వాత చేతివృత్తులు దాదాపు కనుమరుగైపోయాయి. ప్రతీ పనిముట్టు యాంత్రీకరణ ద్వారా తయారవుతుంది.ఆపిల్ కంపెనీ భారతదేశంలో తమ యూనిట్‌ను నెలకొల్పి ఐఫోన్‌లు తయారు చేస్తామని ముందుకు వస్తుంటే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బాహాటంగా వ్యతిరేకిస్తూ ఆపిల్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరిస్తున్నాడు. దీనిపై ఇక్కడి అధికారులు ఏ మాత్రం స్పందించక పోవడం దేనికి సంకేతం? అనేక కంపెనీలకు చైనా అమెరికాలు స్థావరంగా ఉన్నవి. అక్కడ పనిచేస్తున్న సాంకేతిక నిపుణులలో అత్యధిక శాతం భారత సంతతియే. మరి అలాంటి నైపుణ్యం గల భారతీయులను ఇక్కడ వినియోగించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం! ఇక్కడి మేధో సంపత్తి మొత్తం వలసెళ్తూనే ఉన్నది. విద్యా విధానాన్ని సరిదిద్దుకుని, అంతర్జాతీయ విద్యాసంస్థలను ఏర్పాటుచేసి, వృత్తివిద్యాకోర్సులను విపరీతంగా అమలు పరిచి, సహజసంపదను వినిమయ రూపంలోకి మార్చే ప్రయత్నాలు చేయనప్పుడు దేశ ప్రజలకు కావాల్సిన వస్తువులన్నీ ఈ దేశంలోనే తయారయ్యే అవకాశం ఎక్కడుంది! విచిత్రమేమంటే స్వదేశీ నినాదాన్ని సభా వేదికల ద్వారా వినిపించే నాయకులు వినియోగించే కార్ల నుండి కళ్లద్దాలవరకు విదేశాల్లో తయారైతే తప్ప దిక్కులేదు.

స్వదేశీ నినాదం భారత ప్రజలను బాగా ఆకర్షిస్తుంది. దీనికి కారణమేమంటే స్వాతంత్రోద్యమంలో పాటించిన ఈ స్వదేశీ నినాదం బాగా సఫలమైంది. అనేక సినిమాలు విదేశీ వస్తు బహిష్కరణ స్వాతంత్రోద్యమకారులు ఏ విధంగా పాటించారో చూపించి భావోద్వేగాలను తట్టిలేపారు. ఈ స్వదేశీ నినాదానికి సంబంధించిన చరిత్రను ఒకసారి గమనిస్తే 1905లోనే ఈ స్వదేశీ నినాదం బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిపడింది. ఆ తర్వాత బ్రిటిష్ అణచివేతకు, మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావానికి అది సద్దుమణిగింది. 1922లో మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా మళ్లీ ఈ స్వదేశీ నినాదం బహు ప్రాచుర్యంలోకి వచ్చి, విదేశీ వస్తువులన్నింటినీ బహిష్కరించాలని పిలుపునే భారత ప్రజలందరూ పాటించారు. ముఖ్యంగా బ్రిటిష్ వారి నుండి దిగుమతి అయ్యే వస్త్రాలు, లిక్కర్, ఉప్పు వంటివాటిని పూర్తిగా వ్యతిరేకించారు. ఉప్పు తయారీ కోసం ఉప్పు సత్యాగ్రహం అనే పెద్ద ఉద్యమాన్నే గాంధీజీ ఆధ్వర్యంలో చేపట్టాల్సి వచ్చింది. ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తే దేశం దానంతటదే రాజకీయ స్వేచ్ఛ సాధించే అవకాశం ఉన్నదని నాటి స్వాతంత్ర్య సమరయోధులు భావించి, దానికోసం స్వదేశీ నినాదాన్ని దేశ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. స్వదేశంలో అన్ని సమకూరాలంటే యువతకి ప్రత్యామ్నాయ ఉపాధి వృత్తివిద్యా కోర్సుల ద్వారా అందించాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇంజనీరింగ్ తప్ప ఇతర ఒకేషనల్ కోర్సులు ఏవి ప్రత్యామ్నాయంగా అందుబాటులో లేవు. ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి పెట్టడమే లేదు. స్వాతంత్ర్యానంతరం కూడా స్వదేశీ నినాదాన్ని విడిచిపెట్టలేదు. జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో విదేశీ కంపెనీలన్నింటినీ విలీనం చేసి స్వదేశీ సంస్థలుగా ఏర్పాటు చేశారు. ఇనుము, ఉక్కు కర్మాగారాలు, చమురుశుద్ధి కర్మాగారాలు స్థాపించుకోకపోతే మనుగడ అసాధ్యమని భావించి, బ్రిటన్, రష్యా, వెస్ట్ జర్మనీ వంటి దేశాల సహకారంతో మన దేశంలో స్థాపించారు, గనుకనే ఇప్పుడు ఉక్కును ఎగుమతి చేసే దేశాల్లో భారత్ అగ్రగామిగా ఉంది. “మంగళ్ యాన్ మిషన్” సక్సెస్ ఫుల్‌గా ప్రయోగిస్తున్న నేటి భారత్ 1962 నాటి స్వదేశీ విధానంలో నిర్ణయమేనని మర్చిపోకూడదు.

# మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధం

**హైదరాబాద్ వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల**

**రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు.**

**5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు.**

**7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం**

మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కొత్త మున్సిపాలిటీలలో వార్డుల విభజనకు కసరత్తు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు, 5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం అయ్యాయి. కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో వార్డుల విభజన ప్రక్రియకు మున్సిపల్ శాఖ అధికారి శ్రీదేవి షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 21 వరకు వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు.

త్వరలో రిజర్వేషన్‌లు ఖరారు:

ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితాను తయారు చేసింది. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. త్వరలో ఎన్నికలకు అవసరమైన రిజర్వేషన్లు ఖరారు చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణాల్లోనూ వార్డుల విభజన చేపట్టడంతో ఆ తర్వాత ఓటరు జాబితా పూర్తికానుంది. అనంతరం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తి కాగానే పట్టణ స్థానిక సంస్థల మున్సిపల్, ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరగనున్నాయి.

పునర్విభజన ఇలా:

కొహీర్, కేసముద్రం, అశ్వరావుపేట, స్టేషన్ ఘనపూర్, మద్దూర్, ఎదులాపురం, దేవరకద్ర, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, ములుగు, బిచ్కుంద, కల్లూరు, అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో వార్డుల విభజన జరగనుంది. మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, రామగుండం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లు, నర్సంపేట, పరిగి, కొల్లాపూర్, ఆలేరు, బాన్సువాడ, జగిత్యాల, హాలియా మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లోనూ కొత్త వార్డులు ఏర్పాటు కానున్నాయి. కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజన తర్వాత జూన్ నెలాఖరు వరకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని భావిస్తోంది.

# గాంధీ భవన్‌లో వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం



టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

పాల్గొన్న సీఎం సలహాదారు వేంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు

పార్టీ నిర్మాణం, ప్రభుత్వ పథకాల ప్రచారంపై విశ్లేషణ

టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాయింట్స్

కమిటీల ఆలస్యం వల్ల కార్యకర్తల్లో నైరాశ్యం చెందిన మాట వాస్తవం %-% త్వరలోనే అర్హతల ప్రకారం పదవులు

17 నెలల పాలనలో ఎమ్మెల్యేలు తమ పనితీరును బేరీజు వేసుకోవలసిన అవసరం ఉంది

రాబోయే స్థానిక ఎన్నికల ఫలితాలు ఎమ్మెల్యేలపై ప్రభావం ఉండే అవకాశం

మీనాక్షి నటరాజన్ తెలంగాణ ఇంచార్జ్‌గా రావడం మనందరి అదృష్టం

చురుకైన నాయకుల్ని పీసీసీ అబ్జర్వర్లతో గుర్తించి తగిన ప్రాధాన్యం

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉంది

కార్యకర్తలు %-% నాయకులు ప్రజలతో అనుసంధానంగా పని చేయాలి

పార్టీకి ప్రభుత్వానికి నాయకులు వారధిగా పనిచేయాలి

సీనియర్, జూనియర్ల సమన్వయంతో పని చేయాలి

కులసర్వే, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యం, భూ భారతి పట్ల ప్రజల్లో మంచి స్పందన

దేశాన్ని ఆశ్చర్యపరిచే విధంగా పథకాల అమలు

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

# విద్యార్థినుల సంఖ్య పెంచేలా ప్రణాళికలు రూపొందించాలి.

## బిజెపి శాసనమండలి పక్ష నాయకులు ఏవిఎన్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** రాష్ట్రంలో విద్యాసంవత్సరం మొదలు అవుతున్నా ఇంతవరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ అందించలేదు... కావున పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తున్నాం.

రాష్ట్రంలోని 75% ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేవు,39% పాఠశాల్లో ప్రహరీ గోడలు లేవు, 23% స్కూళ్లలో తరగతి గదులు లేవు కావున త్వరితగతిన చర్యలు చేపట్టి విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా.

ఆరోగ్యకరమయిన వాతావరణంలో విద్యనందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

చాలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు మరుగుదొడ్లు అందుబాటులో లేని కారణంగా డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నాయి, మరుగుదొడ్లు నిర్మించి

రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి.

ఉపాధ్యాయుల డీఏ లను వేంటనే విడుదల చేసి పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే సెటిల్ మెంట్ చేయించాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాము.

# ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది : వినోద్‌కూమార్

## జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట : సునీతారావ్





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గంలోని జాంబాగ్ డివిజన్ సమావేశం పటేల్ నగర్‌లో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అబ్జర్వర్లు వినోద్‌కూమార్ సౌజన్య , గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జ్ సునీతారావ్ లు పర్యవేక్షించారు. అ కార్యక్రమంలో డివిజన్‌కు సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తలు అబ్జర్వర్లకు వినతి పత్రాలు అందజేసినారు. వినెద్‌కూమార్ మాట్లాడుతూ ఏఐసీసీ పీసీసీ ఆదేశాలతో మేము అబ్జర్వర్లుగా ఇక్కడికి విచ్చేసినాము.వారి సూచనలతో నియోజకవర్గంలో మేము పర్యటిస్తూ కార్యకర్తల నాయకుల సూచనలను తీసుకుంటున్నాం . మీ వినతి పత్రాలు మా పర్యటనలో తెలుసుకున్న దానిని పీసీసీకి అందిచటం జరుగుతది.నిర్ణయం తీసుకునేది చివరకు పీసీసీనే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.డివిజన్ అధ్యక్షులుగాని డివిజన్ పదాధికారులుగా గాని పార్టీ జెండా మోసిన వారికి గత 17సంవత్సరాలుగా పార్టీ కష్టకాలంలో పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యత లభిస్తుంది. పార్టీ ఎన్నికల ముందు చేరిన వారిని రెండవ ప్రాధాన్యత ఉంటుంది.పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ లోకి వచ్చిన వారికి వారి స్థాయి బట్టి వారికి అవకాశాలు లభిస్తాయి.ఎవ్వరు నిరుత్సాహ పడొద్దు అందరుకలిసి మెలిసి పని చేస్తూ భూత్‌స్థాయి కార్యకర్తలను తయారు చేసి మీ సత్తా నిరూపించుకునే సమయం వచ్చినది. త్వరలోనే భూతు స్థాయి కమీటీలు వేయడం జరుగుతుంది.సిద్దంకండి .అనంతరం గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జ్ సునీతారావ్ మాట్లాడుతూ జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట గతంలో మనకు కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్‌గా గెలిచిన డివిజన్ జాంబాగ్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ వీడకుండా ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులలో న్యాయం జరిగేలా చూస్తాను .జాంబాగ్ డివిజన్‌లో భూత్ స్థాయి కార్యకర్తలను భూతు కమీటీలను ఏర్పాటుచేసే విధంగా సిద్దంకండి. ఈ సందర్భంగా జాంబాగ్ డివిజన్ నాయకులు కార్యకర్తలు అబ్జర్వర్లకు ఇంఛార్జ్‌లకు గత 18నెలలుగా ప్రభుత్వం ఏర్పడిన గాని ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కాని ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ప్రభుత్వపరంగా పార్టీ పరంగా అవకాశాలు లభించలేవు .ఇప్పటికైన డివిజన్‌లో ప్రజలలోకి వెళ్ళి ప్రజాసమస్యలు తెలుసుకుని ప్రజాసమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కార్యకర్తలు జాంబాగ్ డివిజన్ లో ఉన్నారు. దీనికి మీరు సహకరిస్తారని నియోజకవర్గంలో మరియు జాంబాగ్‌డివిజన్‌లో విస్తృతంగా ప్రజాసమస్యలపై పర్యటించే కార్యక్రమాలు చేపట్టాలని మీకు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పీసీసీ మీడియా కమిటీ శ్రీకాంత్ యాదవ్ ,జాంబాగ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ సీకె.మూర్తి,ఖైరతాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్,ధన్‌రాజ్ ,దానరి రాజ్‌కూమార్ ,వెంకటేష్,కదీర్, జూబేర్,పటేల్‌నగర్ బస్తీ కమీటీ అధ్యక్షులు బాబు,ప్రధాన కార్యదర్శి సదానంద్ ,తదితరులు పాల్గోన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం

## ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ౧-పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ



హైదరాబాద్... పర్యావరణాన్ని పరిరక్షి%శీ%చుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు. మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి%ొ% సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబీ బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పిసిబి ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాగా, ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఉద్దేశించి విద్యార్థులు పలు అవగాహన సా%శీ%స్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతం చేయడం,"(%Ending Plastic Pollution-Globally%) అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. ఈ రోజు మన రాష్ట్రం, దేశమే కాకుండా యావత్ ప్రపంచమంతా ప్లాస్టిక్ సమస్యను పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నదన్నారు. అందుచేత, ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలన వైపు మనమంతా దృష్టిసారించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్లాస్టిక్ అనేది సులభంగా కుళ్ళిపోయే పదార్థం కాదని మన అందరికీ తెలిసిందే అని... అది వందల, వేల సంవత్సరాల పాటు మన మట్టి, నదులు, సముద్రాలలో ఉండిపోతూ తీవ్ర నష్టం చేస్తున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. భూమి మీద ఉన్న వనరుల్లోకి విష పదార్థాలను విడుదల చేస్తూ సమస్త జీవరాశులకు పెను ముప్పుగా మారుతోందని వాపోయారు. 1960, 1970ల నుంచి సముద్రాలలో ప్లాస్టిక్ పెద్ద ఎత్తున పేరుకుపోతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నీటిలో జీవ వైవిధ్యానికి, ఆహార భద్రతకు ఈ ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతున్నదన్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 12.65 కోట్ల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోందని నిపుణులు చెబుతున్నారన్నారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 లక్షల సింగిల్-యూస్ ప్లాస్టిక్ సంచులు పంపిణీ అవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలు అవుతున్నాయని, 2026 నాటికి ఈ సంఖ్య 50 కోట్లకు పైగా ఉంటుందని మన పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం 80 లక్షల నుంచి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతోందని... ఇది ప్రపంచ తీర ప్రాంతాలను అనేక వ్యర్థాలతో కప్పేసేంత ప్రమాదం ఉందన్నారు. 91%
ప్లాస్టిక్ వ్యర్థాలు రీసైకిల్ కావడం లేదని...

1950ల నుంచి ఇప్పటివరకు 830 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందన్నారు. అందులో సుమారు 500 కోట్ల టన్నులు పర్యావరణ కాలుష్యంగా మారాయన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి ఈ సంఖ్య 1200 కోట్ల టన్నులకు చేరవచ్చన్నారు. అయితే, గణాంకాలు మనల్ని హెచ్చరిస్తున్నది ఏమిటంటే%ొ% ప్లాస్టిక్ నిర్మూలనకి వెంటనే, కఠిన చర్యలు తీసుకోవాలని నొక్కి చెబుతున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నదని గుర్తు చేశారు. గత ఏడాది 20.2 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంటే%ొ%. 19.04 కోట్ల మొక్కలను నాటినమని... అంటే 95 శాతం టార్గెట్ రీచ్ అవడం చాలా గొప్ప విషయం అని చెప్పుకొచ్చారు. ఇందుకు ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, సిబ్బందిని తాను ప్రత్యేకంగా అభినందిస్తునట్టు చెప్పారు. ఈ సంవత్సరం కూడా వనమహోత్సవంను భారీ స్థాయిలో చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. పర్యావరణ మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎకో టూరిజం, పార్కుల్లో కీలక మార్పులు చేపడుతున్నమని వివరించారు. సహజ వనరులు మన సమిష్టి వారసత్వమని... వీటిని జాగ్రత్తగా, న్యాయంగా వినియోగించి భావితరాలకు అందించడం మన బాధ్యత అని మంత్రి సురేఖ నొక్కి చెప్పారు. పాలసీ రూపకర్తలుగా, నిర్వాహకులుగా, పౌరులుగా మనం రాజ్యాంగబద్ధంగా ప్లాస్టిక్ నిర్మూలించేందుకు పని చేయాలని అన్నారు. సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. బాధ్యతాయుతమైన రీసైక్లింగ్, పునర్వినియోగం కోసం మౌలిక సదుపాయాలను నిర్మించాలని అన్నారు. అందుకోసం తమ ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా, ప్రతి పౌరుడికి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేయాల్సిన అనివార్యత ఉందన్నారు. తద్వారా భావి తరాల కోసం మనం పర్యావరణాన్నీ కాపాడగలుగుతామన్నారు.

1972లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 150కి పైగా దేశాలను ఒకే వేదిక కిందకి తీసుకువచ్చి, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం, ప్లాస్టిక్ కాలుష్యం అనే కీలక సమస్యపై దృష్టి సారించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందన్నారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా... ఈ రోజు కొన్ని మంచి నిర్ణయాలతో ప్లాస్టిక్ నివారణలో ముందంజలో ఉంటామని మరోసారి ప్రతిజ్ఞ చేస్తున్నామని మంత్రి సురేఖ చెప్పారు. కాగా, 2018లో, భారతదేశం 2022 నాటికి సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించాలని ప్రతిజ్ఞ చేసిందనీ మంత్రి వెల్లడించారు. ఈ చర్యే దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సంచులు, కట్లరీలపై నిషేధానికి ప్రేరణగా నిలిచిందన్నారు. తెలంగాణ ఈ నిర్ణయం, విధానాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు-2025లో జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి యావత్ ప్రపంచమంతా కీలక చర్చలు జరపనున్నదన్నారు. తెలంగాణ ఈ లక్ష్యాలకు సంఘీభావంగా ఉంటుందని వెల్లడించారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఆతిథ్యం ఇస్తున్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ప్లాస్టికును మరింత వేగంగా నిలువరించేందుకు వ్యూహాలు రచించనున్నదన్నారు. అయితే, మనం 5%=%లనురిఫ్యూజ్ (తిరస్కరించాలి ), రిడ్యూస్ (తగ్గించాలి), రీయూస్ (పునర్వినియోగించాలి, రీసైకిల్ (పునఃచక్రీకరణ), రీథింక్ (పునరాలోచన)ాపాటించాలన్నారు. తెలంగాణలో ప్లాస్టిక్ రహిత ప్యాకేజింగ్‌ను వినియోగిస్తున్న చేస్తున్న స్టార్టప్‌లు, పరిశ్రమలను తమ ప్రజా ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు. మొక్కల ఆధారిత ప్లాస్టిక్‌లు, పునర్వినియోగ కంటైనర్‌లు ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. పాఠశాలలు, యువత, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలను ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన తరాన్ని తయారు చేస్తున్నామన్నారు. తెలంగాణలోని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల నుంచి వచ్చే వ్యర్థాలను నిర్వహించే విస్తరిత ఉత్పాదక బాధ్యతను స్వీకరించాలని... ఆ మేరకు బాధ్యత తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రతి పౌరుడినీ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలనీ, రీసైక్లింగ్‌కు సహకరించాలని ఆ శాఖ మంత్రిగా కోరుతున్నట్టు సురేఖ చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చేసే ఈ అవగాహన ప్రచారం, "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం,"ను ప్రారంభిస్తున్నందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రచారం మన రాష్ట్రంలో అవగాహన కల్పించి, చర్యలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువతతో పాటు సమాజానికి కూడా ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. మన దేశ యువత మనకి కేవలం వారసులు మాత్రమే కాదనీ, పర్యావరణ పరిరక్షణ వైపు మనల్ని నడిపించే శక్తులన్నారు. మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు అందరూ కలిసి ఆదర్శవంతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించాలని మంత్రి సురేఖ కోరారు.

# భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 : భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మండల తహశిల్దార్ కృష్ణ, సి.ఐ. లతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్,ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి,మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు,రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.మండలంలోని పెర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.మహేందర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

# ఆర్ టి సి హాస్పిటల్ కి పర్యావరణ అవార్డ్




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 5తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ తార్నాక హాస్పిటల్‌కు పర్యావరణ పరిరక్షణలో ఉన్నత ప్రదర్శనకు గాను తెలంగాణ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి నుండి "బెస్ట్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ అవార్డు" లభించింది. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి విషయాల్లో ఆసుపత్రి చక్కటి పనితీరు కనబరిచిందని మంత్రి కొండా సురేఖ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆర్ టి సి ఎం డి సజ్జనార్ హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు.

# రేషన్ కార్డుదారులకు 3 నెలల రేషన్ సన్నబియ్యం తీసుకోండి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 : జిల్లాలోని రేషన్ కార్డుదారులకు 3 నెలల బియ్యం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల 5,8 నంబర్లు గల చౌకధరల దుకాణాలను సందర్శించి రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా జూన్, జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యంను ఈ నెల 30వ తేదీ వరకు రేషన్ కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని,జిల్లాలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే ఈ-పాస్ ఇంజనీర్లు వెంటనే పరిష్కరించి బియ్యం పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో మండల తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసంబంధాల అధికారి పర్యవేక్షిస్తారని,బియ్యం నిల్వలు అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించినట్లయితే వెంటనే సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల రంగానికి

## కెఎల్ రావు ఎనలేని సేవలు

నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 - మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజ నీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజ నీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు. కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు. ఇంగ్లండ్ లోని బర్నింగ్ హెూమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. కొంత కాలం పాటు ఇంగ్లాండ్ లో ప్రొఫెసర్ గా పనిచేసిన ఆయన 1946లో భారత దేశం తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వంలో డిజైన్ ఇంజనీర్ గా చేరారు. 1950 - 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ గా పని చేశారు.ప్రభుత్వంలో ఇంజనీర్ గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టు లకు నమూనాలు తయారు చేశారు.నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు.నాటి ప్రభుత్వం నాగార్జున సాగర్, భాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాకుడ్ ప్రాజెక్ట్ విషయంలో పిలిపించిన విదేశీ ఇంజనీర్లు కూడా రావు ను సంప్రదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది. ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967 ,1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గంగా బ్రహ్మపుత్ర నదిలో వర్షాకాలంలో చేరుతున్న నీటిని నిల్వ ఉంచి భారతదేశంలో క్షామ ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నీటి సౌకర్యం కల్పించే "నేషనల్ వాటర్ గ్రిడ్" పథకానికి రూపకల్పన చేశారు. 1963లో పద్మభూషణ్, రూర్కీ, ఆంధ్రా మరియు జే ఎన్ టీ విశ్వ విద్యాలయాల డాక్టరేట్లు పొందారు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, అలాగే ఆల్ ఇండియా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ (ఆసియా) వైస్ ప్రెసిడెంట్ గా, రంగూన్ (బర్మా, ఇప్పుడు మయన్మార్)లో ప్రొఫెసర్‌గా, యునైటెడ్ కింగ్‌డమ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కా రం లభించింది. ఆయన జ్ఞాపకార్థం పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామ కరణము చేయ బడింది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమం. 1986 మే 18 న 84 సంవత్సరాల వయసులో మృతి చెందారు.

# ఊపు ఎక్కడా....

విజయవాడ, జూన్ 5,ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ఈ ఏడాదిలో వైసీపీ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి లభించలేదు. 175 నియోజకవర్గాలకు గాను కేవలం పదకొండు స్థానాలు మాత్రమే వైసీపీకి వచ్చాయి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటయిన శాసనసభ సమావేశాలకు కూడా వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. దీంతో ప్రజాసమస్యలను శాసనసభలో ప్రస్తావించేవారు లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తానని జగన్ పట్టుబట్టడం కూడా ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేక భావన ఏర్పడింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వెళతామని అనడం సరికాదన్న కామెంట్స్ బాగానే వినిపిస్తున్నాయి,శాసనసభలో వైసీపీ వాయిస్ లేకుండా పోయింది. ఇది జగన్ పార్టీకి మైనస్ అని చెప్పాలి. అదేసమయంలో జగన్ ఏడాది నుంచి బెంగళూరు నుంచి విజయవాడ కు ట్రిప్పులు వేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే నేతలకు అందుబాటులో ఉంటున్నారు. స్థానిక సంస్థలను కూటమి ప్రభుత్వం కైవసం చేసుకోవడంతో ఆయన తరచూ లోకల్ లీడర్లతో భేటీ అవుతున్నారు. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనన్న నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అయినా స్థానిక సంస్థలన్నీ కూటమి పరమయిపోయాయి. ఇక ఉగాది నుంచి జిల్లాల పర్యటనలు చేస్తానని ప్రకటించిన వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు తన పర్యటనను వాయిదావేసుకుంటూ వెళుతున్నారు. ఏడాది కూటమి ప్రభుత్వంలో తమ వారిపై నమోదవుతున్న కేసుల విషయంలోనే జగన్ కొంత పట్టించుకుంటున్నారు. ఏడాది నుంచి నియోజకవర్గాల ఇన్ ఛార్జులతో సమావేశం కాలేదు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. చివరకు తన సొంత జిల్లా కడపలోనూ నేతలతో ఆయన సమావేశమవ్వడం తక్కువేనని అంటున్నారు. ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత నిస్తామని చెబుతున్న జగన్ మాత్రం నేతలకు సంబంధించి ఎటువంటి భరోసా ఇవ్వడం లేదు. గత ఎన్నికల్లో ఇష్టారీతిన నియోజకవర్గాలను మార్చేశారు. నేతలకు పట్టున్న నియోజకవర్గాల నుంచి బయటకు పంపారు. ఈ ప్రయోగం విఫలమయిందని తెలిసినా తిరిగి అక్కడ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో ఏడాదిగా ఆ యా ప్రాంతాల్లో క్యాడర్ అయోమయంగా ఉంది.మరొక వైపు అప్పుడప్పుడు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేస్తున్నప్పటికీ, మీడియా సమావేశాలు పెడుతున్నప్పటికీ జగన్ ఇంకా పూర్తి స్థాయిలో జనానికి అందుబాటులోకి రాలేదు. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికే అధికారంలో లేనప్పుడు కూడా పరిమితమయ్యారు. రైతుల సమస్యలపై కొంత వెళు తున్నప్పటికీ జగన్ 2019 ఎన్నికలకు ముందు చేసిన తరహాలో దీక్షలు, ధర్నాలు వంటివి చేయకపోవడం పార్టీ క్యాడర్ లో ఇంకా ఊపు తెప్పించలేకపోతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అది జనంలోకి బలంగా వెళ్లగలిగేలా మాత్రం ఆయన చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదన్నది మాత్రం యదార్థం.ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడంలో కనీసం యాభై శాతం కూడా సక్సెస్ కాలేకపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా.

# ఇమేజ్ పెరిగిందా...డ్యామేజ్ అయిందా

గుంటూరు, జూన్ 5, జనసేన అధినేతగా జనంలోకి వచ్చి అధికారాన్నిచేపట్టిన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈరోజుకు గత ఏడాది ఎన్నికల ఫలితాలు వచ్చాయి. జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చింది.

ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలిచారు. దాదాపు పదిహేడు శాతం ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకుంది. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖతో పాటు తనకు అత్యంత ఇష్టమైన అటవీ శాఖను అడిగి మరీ తీసుకున్నారు. తనతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కేబినెట్ లో అవకాశం కల్పించారు. తొలిసారి మంత్రి పదవి తీసుకోవడంతో కొన్ని రోజుల పాటు తనకు అప్పగించిన శాఖలపై పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి అధ్యయనం చేశారు. కేరళలో ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ్ ను తన టీంలోకి తెచ్చుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్యలను ప్రధానంగా తొలగించేందుకు ఒకింత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పాలి.

పంచాయతీలకు నిధులు విడుదల చేయించడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించి అటవీ పుత్రులకు అండగా తాను ఉన్నానన్న భరోసాను పవన్ కల్యాణ్ ఇవ్వగలిగారు. ఇక ఏనుగుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెప్పించడంలో కీలకంగా వ్యవహరించారు.ఇక ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పవన్ కల్యాణ్ కొన్ని నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవడం ఒకింత ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేస్తుందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, తాను పవర్ లోకి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నించే వారు ఎక్కువయ్యారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చినట్లు తనకు తాను ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రశ్నల గురించి మానేశారు. ఆయన ప్రభుత్వ నిర్ణయాలకు తలూపటమే ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇస్తున్న ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి పాటుపడకపోవడంపై పవన్ మౌనాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తప్పుపడుతున్నారు. . నిజానికి ప్రభుత్వంలో ఉండి బహిరంగంగా విమర్శించడానికి అవకాశం లేదు. అంతర్గత సమావేశాల్లోనే తనకున్న అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. చంద్రబాబు కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండి బహిరంగంగా విమర్శలు చేస్తే అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది.

ఎవరైనా ఇలాగేనే చేస్తారు. కానీ పవన్ కల్యాణ్ అంతర్గత సమావేశాల్లోనూ తలూపి రావడం వల్లనే ఈ విమర్శలు ఎక్కువయ్యాయని అంటున్నారు. ఆయన గత ఎన్నికల సందర్భంగా మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలను ట్రోల్ చేస్తూ వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ వెంట పడుతున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ నిజాయితీగా ఉన్నప్పటికీ, తన శాఖల విషయంలో మంచి పురోగతి సాధించినప్పటికీ ప్రశ్నించడం మానేసి ప్రజల్లో చులకనయ్యారంటున్నారు.

# దారి మళ్లుతున్న రేషన్ బియ్యం

కాకినాడ, జూన్ 5, రేషన్ సరకులు పక్కదారి పట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లోనే నేరుగా రేషన్ ఇస్తోంది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ బియ్యం వద్దు అన్న వాళ్లకు నిత్యవసర సరకులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇలా చేయడం వల్ల బియ్యం పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం తెలిసిందే. ఎన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా చట్టాల్లోని లోపాలని వినియోగించుకొని కేటుగాళ్లు తప్పించుకుంటున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం వల్ల ఇలాంటి దందా విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం షాపుల ద్వారా పంపిణీ చేపట్టింది. కానీ ఇలా పంపిణీ చేపట్టిన తొలి రోజే భారీ సంఖ్య రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. రేషన్ బియ్యం మాఫీ వెనుకాల ఉన్న వారి ఎత్తులు ఒక రకంగా ఉంటే... రేషన్ బియ్యం అవసరం లేని వాళ్లు వాటిని అమ్ముతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ మధ్య వివిధ ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో మాట్లాడిన శాసనసభా కమిటీ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యశ్రీ తోపాటు ఇతర ప్రభుత్వ పథకాల కోసం కొందరు రేషన్ కార్డు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి వారికి రేషన్ అవసరం లేదని అందుకే వారు ఆ రేషన్ తీసుకొని అమ్మేయడమో లేదా రేషన్ డీలర్‌కు వదిలేయడంతో వాళ్లు అమ్ముకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికెట్టేందుకు కేవలం ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డు తీసుకుంటున్న వారికి వేరే కార్డు ఇస్తే సరిపోతుందన్నారు. ఆరోగ్య శ్రీకు వేరుగా కార్డు ఇస్తే వాళ్లకు రేషన్ కార్డు కట్ చేయవచ్చని తెలిపారు. ఫలితంగా రేషన్ పక్కదారి పట్టే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేరుగా రేషన్ కార్డు కట్ చేస్తే వ్యతిరేకత వస్తుందని ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తోంది. అలాంటి వారందరి నుంచి ముందే సమాచారం సేకరించి వారికి నిత్యవసర సరకులు ఇవ్వబోతున్నారు. బియ్యం వద్దంటే వారికి కందిపప్పు, నూనెతోపాటు ఇతర సరకులు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు. నలుగురు ఉండే కుటుంబంపై ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు పెడుతుంది. అదే ఖర్చు నిత్యవసరాలు ఇవ్వగలిగితే వారికి కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తోంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు అభిప్రాయసేకరణ చేసిన తర్వాత ఇంప్లిమెంట్ చేయనున్నారు. భవిష్యత్‌లో సన్నబియ్యం కూడా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నట్టుంది. అప్పుడు మాఫియా మరింత రెచ్చిపోతుందని ఇప్పటి నుంచే దాన్ని కట్టడి చేయాలనే ఆలోచన ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడ రేషన్ బియ్యాన్ని బ్లాక్‌లో కొంటున్న వాళ్లంతా వాటిని పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసుకున్నారు.

# ఎన్డీయేకు పాశ్వాన్ పార్టీ గుడ్ బై

పాట్నా, జూన్ 5, (న్యూస్ పల్స్)మరో ఏడాదిలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ అధికార కూటమిలో సైతం చీలికలు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమిలో మంత్రిగా ఉన్న లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్.. ఈ మేరకు సంకేతాలు ఇచ్చారు. జాతీయ రాజకీయాలకు దూరం కావాలని భావిస్తున్నట్టు ప్రకటించారు. 'జాతీయ రాజకీయాల్లో ఎంతోకాలం ఉండలేనని నేను గతంలో కూడా చెప్పాను. బీహార్, బీహారీ ప్రజల కోసమే నేను రాజకీయాల్లోకి వచ్చాను' అని పాశ్వాన్ సోమవారం మీడియాకు చెప్పారు. 'బీహార్, బీహార్ ప్రజలే తొలి ప్రాధాన్యం అనేదే నా దృక్కోణం. బీహార్ అభివృద్ధి చెందాలని, ఇతర అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీపడాలని ఎల్లప్పుడూ నేను కోరుకుంటాను. నేను మూడోసారి ఎంపీగా గెలిచిన తర్వాత ఢిల్లీలో ఈ పని సాధ్యం కాదని నాకు తెలిసివచ్చింది' అని అన్నారు. చిరాగ్ పాశ్వాన్ ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విషయం తెలిసిందే. తన ఉద్దేశాన్ని పార్టీ పెద్దలకు ఇప్పటికే తెలియజేశానని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా తిరిగి బీహార్‌కు రావాలన్న నా ఆకాంక్షను పార్టీ ముందు ఉంచాను. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నేను పోటీ చేయడం పార్టీకి ఉపయోగపడుతుందా? అనే విషయంలో మా పార్టీ పరిశీలన చేస్తున్నది. నేను అసెంబ్లీ ఎన్నికల్లో మంచి సామర్థ్యం ప్రదర్శించగలనని, మా కూటమి కూడా సామర్థ్యం చాటుందని భావించినట్టయితే నేను అసెంబ్లీకి కచ్చితంగా పోటీ చేస్తాను' అని చిరాగ్ పాశ్వాన్ తెలిపారు.చిరాగ్ పాశ్వాన్ రాజకీయ ఆకాంక్షలపై చాలా చర్చలే ఉన్నాయి. అయితే.. ఆయన మాత్రం ముఖ్యమంత్రి పదవి విషయంలో ఊహాగానాలను కొట్టిపారేస్తున్నారు. 'బీహార్‌లో ప్రస్తుతం సీఎం పోస్టు ఖాళీగా లేదు.. ఎన్నికల తర్వాత కూడా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అవుతారు' అని ఆయన చెప్పారు. పాశ్వాన్‌ను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దింపే విషయంలో త్వరలోనే ఎల్జేపీ ఒక లాంఛన ప్రకటన చేస్తుందని భావిస్తున్నారు. రిజర్వ్‌డ్ సీటు నుంచి కాకుండా జనరల్ స్థానం నుంచి పాశ్వాన్ పోటీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నదని ఎల్జేపీ బీహార్ ఇన్‌చార్జ్, జుమాయి ఎంపీ అరుణ్‌భారతి అన్నారు. 'చిరాగ్ ఏదో ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదు కనుక అతను జనరల్ స్థానం నుంచి పోటీ చేయాలని పార్టీ భావిస్తున్నది' అని ఆయన తెలిపారు. తద్వారా రాష్ట్ర రాజకీయాల్లో మరింత పెద్ద పాత్ర పోషించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారన్న సంకేతాలు వెళతాయి' అని ఆయన పేర్కొన్నారు.జూన్ 8వ తేదీన భోజ్‌పూర్ జిల్లా అరాలో నవ్ సంకల్ప్ మహాసభ పేరిట పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

# వేగంగా కొనసాగుతున్న నకిలీ నెయ్యి కేసు

తిరుమల, జూన్ 5, తిరుమల శ్రీవారి లడ్డులో వినియోగించే నెయ్యి లో కల్తీ జరిగిందినే కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కి పిఏ గా పని చేసిన అప్పన్నకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. బుధవారం నుంచి మూడు రోజులు పాటు తిరుపతి లోని సిట్ కార్యాలయంలో అప్పన్నను సీట్ అధికారులు ప్రశ్నించనున్నారు. నత్వరలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి, మాజీ ఈవో ధర్మారెడ్డికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. టీటీడీ మాజీ జేఈవో కి సహ ఇతర అధికారులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. 2024 సెప్టెంబర్‌లో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో జంతు కొవ్వు , చేప నూనెతో కూడిన కల్తీ నెయ్యి ఉపయోగించినట్లు ఆరోపించారు. దర్యాప్తు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే, సిట్ దర్యాప్తుపై పారదర్శకత లేని ఆరోపణలు రావడంతో, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేశారు. ఈ బృందంలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉన్నారు.ఈ కేసులో ఇప్పటివరకు 15 మందిని నిందితులుగా పేర్కొనగా, వీరిలో 6 మందిని సిట్ అరెస్టు చేసింది. తమిళనాడులోని ఏఆర్ డెయిరీ, ఉత్తరాఖండ్‌లోని బోలేబాబా డెయిరీ, యు తిరుపతిలోని వైష్ణవి డెయిరీకి చెందిన వ్యక్తులు అరెస్టు అయ్యారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో తెర వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై సిట్ విచాణ జరుపుతోంది. కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి టెండర్ నిబంధనలను మార్చిన సూత్రధారులపై సిట్ దృష్టి సారించింది. ఏఆర్ డెయిరీకి టెండర్ దక్కేలా వైఎస్ఆర్‌సిపి హయాంలో టీటీడీ పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు, అధికారులు పనిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.లభించిన ఆధారాలతో ఋఆ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నకు సిట్ నోటీసులు జారీ చేసి, ప్రశ్నిస్తున్నారు. అప్పన్నతో పాటు మరో ఆరుగురు టీటీడీ ఉద్యోగులను కూడా ప్రశ్నిస్తున్నారు. ప్రాథమికంగా లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని గుర్తించారు. ఈ క్రమంలో అక్రమాలు ఎవరు చేశారు.... అవినీతి ఎలా జరిగింది.. కల్తీ నెయ్యిలో ఏమేమి కల్తీ అయ్యాయన్నది వెల్లడి కావాల్సి ఉంది. ఇవన్నీ వెల్లడి అయితే .. దర్యాప్తు నివేదికను సీబీఐ సుప్రీంకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో హర్యానా గ్యాంగ్ కలకలం

తిరుపతి, జూన్ 5, చిత్తూరు జిల్లా కుప్పంలో హర్యానాకు చెందిన దొంగల ముఠా రెచ్చిపోయింది. కుప్పం మీదుగా సరిహద్దు దాటుతుండగా.. మంగళవారం అర్ధరాత్రి పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కారులో వెళ్తున్న దొంగలు పోలీసులను తొక్కించబోయారు. పోలీసులు కాల్పులు జరిపి వారిని ఆపడానికి ప్రయత్నించారు. అనంతరం దొంగలు కారును వదిలి పారిపోగా.. పోలీసులు వారి కోసం గాలిస్తు?న్నారు. కుప్పం డీఎస్పీ రూరల్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు కృష్ణగిరి - పలమనేరు నేషనల్ హైవేపై తనిఖీలు చేపట్టారు. తంబిగానిపల్లె చెక్‌పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా.. రాత్రి 10.30 గంటలకు ఒక కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో ఉన్న స్కార్పియో కారును ఆపారు.ఆ కారులో తనిఖీలు చేసేందుకు ఇద్దరు కానిస్టేబుళ్లు వెళ్లగా.. వెంటనే దొంగలు కారును వెనక్కి పోనిచ్చి వారిపైకి ఎక్కించే ప్రయత్నం చేశారు. కానిస్టేబుళ్లు అప్రమత్తమై వెంటనే పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన సీఐ మల్లేష్ యాదవ్ కాల్పులు జరిపారు. తన సర్వీసు రివాల్వర్‌తో కారు డ్రైవర్ కాలుకు తగిలేలా కాల్చారు. కాల్పులు జరిపిన తర్వాత దొంగలు కారుతో సహా అక్కడి నుంచి పారిపోయారు. పోలీసులు వెంటనే టీమ్‌లుగా ఏర్పడి వారి కోసం గాలించారు. కారు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు దాటకపోవడంతో కుప్పం పరిసర ప్రాంతాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నిందితులు పరమసముద్రం చెరువు దగ్గర కారును వదిలి పారిపోయారన్నారు పోలీసులు.హత్యాయత్నం కింద దొంగలపై కేసు నమోదు చేశామన్నారు డీఎస్పీ పార్థసారథి. సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని.. ఈ క్రమంలోనే డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించామన్నారు. ఒకవేళ ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న వివరాలను బట్టి కారులో ఐదుగురు ఉన్నారన్నారు. దొంగలు హర్యానాకు చెందిన ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరు గతంలో చాలా రాష్ట్రాల్లో దొంగతనాలు చేశారంటున్నారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో డ్రైవర్‌కు గాయాలయ్యాయంటున్నారు.

నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పర్యాటక రంగ అభివృద్ధి కోసం చంద్రబాబు కొత్త స్కెచ్

కర్నూలు, జూన్ 5, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీ కింద గుర్తించిన ప్రభుత్వం.. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది. అలా హోమ్‌స్టే వంటి విధానాల ద్వారా పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించి.. మరింత మంది సందర్శకులను ఆకర్షించాలని ప్రయత్నిస్తోంది. మనదేశంలో గుజరాత్, తమిళనాడు తర్వాత అత్యంత పొడవైన తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాన్ని, అలాగే రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలను మరింత అభివృద్ధి చేసి మరింతమంది పర్యాటకులను ఆకర్షించే ఆలోచనలో ప్రభుత్వం ఇంది.మరోవైపు ఏపీలో టూరిజం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మరో కొత్త ఆలోచన చేసినట్లు సమాచారం. మంగళవారం అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతాలలో హెలిపోర్టులు ఏర్పాటు చేసి.. గిరిజన ప్రాంతాల్లోనూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనను చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. విశాఖపట్నం, పాడేరు, అరకు, లంబసింగి వంటి ఏజెన్సీ ప్రాంతాలను పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అలాంటి ప్రాంతాల్లో హెలిపోర్టులు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులను మరింతగా ఆకర్షించవచ్చనేది ప్రభుత్వం ఆలోచన.హెలిపోర్టు.. అంటే హెలికాప్టర్లు దిగడానికి అనువుగా ఓ ప్రదేశాన్ని తయారు చేయటం.. ఒకటి కంటే ఎక్కువ హెలిప్యాడ్లను ఒకేచోట ఏర్పాటు చేస్తే దాన్నే హెలిపోర్ట్ అని పిలుస్తుంటారు. హెలికాప్టర్ల టేకాఫ్, ల్యాండింగ్, పార్కింగ్ కోసం హెలిపోర్టులు ఏర్పాటు చేస్తారు. అయితే హెలిపోర్టుల ఏర్పాటులో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రమాణాలు పాటించడం తప్పనిసరి. హెలిపోర్టుల వద్ద ఇంధనం, హ్యాంగర్స్ వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. హెలిపోర్టులను ప్యాసింజర్ల ప్రయాణానికి అలాగే అత్యవసర సేవల కోసం సాధారణంగా ఏర్పాటు చేస్తూ ఉంటారు.ఈ నేపథ్యంలో ఇలాంటి హెలిపోర్టుల ద్వారా సందర్శకులు ఏజెన్సీ ప్రాంతాలను సులువుగా చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాలలో హెలిపోర్టుల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

# నెక్ట్స్ ఎవరు...

విజయవాడ, జూన్ 5, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు జూన్ భయం పట్టుకుందా? ఈ నెలలో కీలక అరెస్టులు ఉంటాయని తెలుస్తోందా? పక్కా ఆధారాల సేకరణలో కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందా? కీలక నేతల అరెస్టులు ఉంటాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.

ప్రస్తుతం వల్లభనేని వంశీ మోహన్, కాకాని గోవర్ధన్ రెడ్డి, నందిగాం సురేష్ వంటి నేతలు జైల్లోనే గడుపుతున్నారు. ఇప్పట్లో వారికి బెయిల్ వచ్చే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు జూన్ నెలలో మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక అరెస్టులు ఉంటాయని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.ముఖ్యంగా మద్యం కుంభకోణం ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే ఈ కుంభకోణంలో సూత్రధారిగా పరిగణిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు అరెస్టయ్యారు. అటు తరువాత వైసిపి హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు.

జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ కూడా అరెస్టు కాబడ్డారు. ఇంకోవైపు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందారు. అయితే జూన్లో మద్యం కుంభకోణానికి ఎండ్ కార్డు పడుతుందని.. కీలక నేతతో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది.అయితే నెల్లూరు జిల్లాలమైనింగ్ అక్రమాలకు సంబంధించి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టయ్యారు.

అయితే ఆయన చాలా రోజులపాటు అజ్ఞాతంలో ఉండేవారు. న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ దక్కకపోవడంతో ఆయన ఇతర రాష్ట్రాల్లో గడిపే వారన్న ప్రచారం ఉంది. ఈ తరుణంలో కేరళలో ఉన్న గోవర్ధన్ రెడ్డిని ఏపీ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇంకోవైపు మాజీ మంత్రి కొడాలి నాని కి లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. విదేశాలకు పారిపోకుండా అన్ని ఎయిర్పోర్టులకు, పోర్టులకు కేంద్ర హోం శాఖ లుక్ అవుట్ నోటీసులు జారీచేసింది. ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో జంట హత్యలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి సోదరుల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తూ కేసు నమోదు చేశారు. వారి అరెస్టు ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరోవైపు బియ్యం మాఫియాకు సంబంధించిన కేసులో మాజీమంత్రి పేర్ని నాని చుట్టూ కూడా పుచ్చు బిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

అయితే ఈ అరెస్టులు, కేసుల నమోదు విషయంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కేసుల్లో నిందితులకు న్యాయస్థానాలను ఆశ్రయించే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వారి అరాచకాలను ఆధారాలతో సహా న్యాయస్థానాలు ముందు ఉంచాలని కూడా కసరత్తు చేస్తోంది. తద్వారా వారు నిజంగా తప్పు చేశారని.. తాము ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు దిగలేదని చెప్పే ప్రయత్నం చేస్తోంది. మొత్తానికైతే వైసీపీ నేతలకు జూన్ గండం అయితే మాత్రం ఉందని తెలుస్తోంది. మరి ఎంతమంది అరెస్ట్ అవుతారో చూడాలి.

## టీటీడీ నూతన సివిఎస్వోగా మురళీకృష్ణ

తిరుమల టీటీడీ నూతన సివిఎస్వో గా ఐపీఎస్ అధికారి కెవి మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. శ్రీవారిని దర్శించుకొని...రంగనాయకుల మండపంలో సివిఎస్వో గా అధికారిక బాధ్యతలు చేపట్టారు. మురళీకృష్ణ గతంలో తిరుమల, తిరుపతిలో పలు హోదాల్లో మురళీకృష్ణ కు పని చేసిన అనుభవం వుంది

# అమెరికా దివాళ తీస్తోందా...

ప్రపంచ దేశాలకు పెద్దన్న.. అగ్రరాజ్యం..సంపన్న దేశం అమెరికా త్వరలోనే దివాలా తీస్తుందట. అవును ఈ మాటలు అన్నది మరెవరో కాదు..అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ(డోజ్) బాధ్యతలను నిర్వర్తించి ఇటీవలే ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్. అందుకే అమెరికా దివాలా వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ట్రంప్ సర్కార్ తెచ్చిన ట్యాక్స్ బిల్లును వ్యతిరేకిస్తున్న మస్క్ ఇప్పటికే డోజ్ సారధ్య బాధ్యతల నుంచి వైదొలిగారు. కాంగ్రెస్ అమోదం కోసం వచ్చిన ట్యాక్స్ బిల్లుపై మస్క్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. నన్ను క్షమించండి..నేను ఇంతకంటే భరించలేను..'బిగ్ బ్యూటిఫుల్ బిల్' అత్యంత దారుణమైంది..కాంగ్రెస్ వ్యయ బిల్లు బిల్లు చాల చెడ్డది. దీంతో అమెరికన్లపై అధిక భారం పడుతుందని తెలిపారు. అది తప్పుడు బిల్లు అని మీకు తెలుసు. దీనికి ఓటు వేసిన వారు సిగ్గు పడాలి. అయినా ఈ బిల్లుకు మద్దతుగా ఓటేశారంటే అది మీకే అవమానం అని పేర్కొన్నారు. ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని..ఇది ఇలాగే కొనసాగితే అమెరికా దివాలా తీయడం ఖాయమని మస్క్ హెచ్చరించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిందనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ క్రమంలో ఓ బిల్లు విషయమై ట్రంప్‌పై మస్క్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ట్రంప్ ప్రతిపాదించిన ఖర్చు బిల్లును 'అసహ్యకరమైన ఘోరమైన చర్య'గా అభివర్ణిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల వైట్ హౌస్ నుంచి మస్క్ నిష్క్రమించిన తరువాత, ఈ ఇద్దరి మధ్య ఉన్న విబేధాలు తాజాగా బయటపడ్డాయి. మస్క్ గత వారం డోజ్ చీఫ్ పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వ వృథా ఖర్చులను నివారించి, పాలనలో పారదర్శకత కోసం డోజ్‌ను ట్రంప్ ఏర్పాటుచేశారు. ధీనికి నాయకత్వం వహించిన మస్క్.. ఖర్చులను నివారించడాన్ని ట్రంప్ ప్రశంసించారు. కానీ అప్పటికే ఇద్దరి మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి.'ఈ భారీ, దారుణమైన, అర్ధరహిత ఖర్చులతో నిండిన కాంగ్రెస్ బిల్లు ఒక అసహ్యకరమైన ఘోరమైన చర్య. ఇది మానవాళిపై భారంగా మారుతుంది.. దీనికి ఓటేసిన వారందరికీ సిగ్గుపడాలి. మీరు తప్పు చేశారన్న విషయం మీకే తెలుసు' అని మస్క్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. 'ట్రంప్ బిగ్, బ్యూటిఫుల్ బిల్'పై మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం తొలిసారి కాదు. ఈ బిల్లు వచ్చే 10 ఏళ్లలో అమెరికా రుణాలను 3 ట్రిలియన్ డాలర్లకు పెంచుతుందని అంచనా. ఇది ఆరోగ్య, ఆహార సహాయం వంటి ముఖ్యమైన కార్యక్రమాలకు భారీగా కోతలు పెట్టే ప్రయత్నంగా భావిస్తున్నప్పటికీ.. వాస్తవానికి ఖర్చు పెరుగుతాయి.డోజ్ శాఖ అధ్యక్షుడు ట్రంప్ రెండో పదవీ కాలంలో ఏర్పాటైంది. దీని ప్రధాన లక్ష్యం ప్రభుత్వ వ్యయంలో వృథాను తగ్గించి, సామర్థ్యాన్ని పెంచడం. ఎలాన్ మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవోగా తన అనుభవాన్ని ఉపయోగించి, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులను సూచించారు.ఎలాన్ మస్క్, ప్రపంచ ప్రఖ్యాత వ్యాపారవేత్త, ఆవిష్కర్త, అమెరికా అధ్యక్ష సలహాదారుగా తన పదవి నుంచి వైదొలగడం ఒక ముఖ్యమైన రాజకీయ సంఘటనగా నిలిచింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ' (డోజ్) శాఖ సారథిగా మస్క్ అందించిన సేవలు, అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. అయితే, మే 30న తన పదవి గడువు ముగియడంతో, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మస్క్‌కు ఘనమైన వీడ్కోలు పలికారు.డోజ్ శాఖ అధ్యక్షుడు ట్రంప్ రెండో పదవీ కాలంలో ఏర్పాటైంది. దీని ప్రధాన లక్ష్యం ప్రభుత్వ వ్యయంలో వృథాను తగ్గించి, సామర్థ్యాన్ని పెంచడం. ఎలాన్ మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవోగా తన అనుభవాన్ని ఉపయోగించి, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులను సూచించారు. ఉదాహరణకు, అనవసరమైన ప్రభుత్వ ఉద్యోగాలను తొలగించడం, బడ్జెట్ కోతల ద్వారా ట్రిలియన్ డాలర్ల వథా ఖర్చును నియంత్రించడం వంటి సంస్కరణలను ప్రతిపాదించారు. ఈ సంస్కరణలు ప్రభుత్వ ఖర్చులను 20?30% వరకు తగ్గించే అవకాశం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. అయితే మస్క్ వ్యాపార దృక్పథం, ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యం డోజ్ శాఖను ఒక ప్రత్యేకమైన సంస్థగా మార్చాయి. అయితే, ఈ సంస్కరణలు కొంతమంది వద్ద విమర్శలను కూడా రేకెత్తించాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు సూచనలపై.మే 30న మస్క్ అధ్యక్ష కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో, ట్రంప్ ఆయనకు బంగారు రంగు తాళం చెవిని బహుమతిగా అందించారు. ఈ బహుమతి ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే అందించబడుతుందని, ఇది దేశం తరఫున మస్క్ సేవలకు గుర్తింపుగా ఇవ్వబడిందని ట్రంప్ తెలిపారు. ప్రెస్ మీట్‌లో మస్క్ అవిశ్రాంత కృషిని, ఆవిష్కరణలను, దేశ అభివృద్ధికి అందించిన సహకారాన్ని ట్రంప్ కొనియాడారు. ఈ గుర్తింపు మస్క్ యొక్క ప్రభావాన్ని మరియు డోజ్ శాఖ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.మస్క్ వైదొలగడం వెనుక బహుముఖ కారణాలు ఉన్నాయి. అమెరికా చట్టాల ప్రకారం, ఒక వ్యక్తి 130 రోజులకు మించి ఈ హోదాలో కొనసాగలేరు, ఇది మస్క్ పదవీ కాలం ముగింపుకు ఒక చట్టబద్ధ కారణం. అయితే, మీడియా కథనాల ప్రకారం, ట్రంప్ 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' కు వ్యతిరేకతగా మస్క్ ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొనబడింది. ఈ బిల్ ప్రభుత్వ వ్యయాన్ని పెంచుతుందని, డోజ్ శాఖ లక్ష్యాలను నీరుగారుస్తుందని మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. అదనంగా, కృత్రిమ మేధ సంస్థ ఓపెన్‌ఏఐ, యూఏఈ మధ్య ఒప్పందంపై మస్క్ వ్యతిరేకత కూడా ఒక కారణంగా చెప్పబడుతోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం, మస్క్ ఈ ఒప్పందాన్ని ఆపాలని ట్రంప్‌పై ఒత్తిడి చేసినప్పటికీ, ట్రంప్ దానిని పట్టించుకోలేదని తెలుస్తోంది. ఈ విభేదాలు మస్క్ నిర్ణయంపై ప్రభావం చూపి ఉండవచ్చువీడ్కోలు సందర్భంలో మస్క్ తన భవిష్యత్తు ప్రణాళికలను వెల్లడించారు. అధ్యక్షుడు ట్రంప్ కోరినప్పుడు సలహాదారుగా, స్నేహితుడిగా తన సహకారాన్ని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అయితే, తన వ్యాపారాలపై మరింత దృష్టి పెడతానని, ముఖ్యంగా టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐ వంటి సంస్థల అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. డోజ్ శాఖ ఒక ముగింపు కాదని, ఇది కేవలం ఒక ప్రారంభమని మస్క్ పేర్కొన్నారు, ఇది భవిష్యత్తులో ప్రభుత్వ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మస్క్ డోజ్ శాఖ నిర్వహణ కొంతమంది వద్ద విమర్శలను రేకెత్తించింది. ముఖ్యంగా, ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు సూచనలు, అతని జోక్యం పెరగడం వివాదాస్పదమైంది. కొందరు రాజకీయ విశ్లేషకులు మస్క్ ప్రభావం ప్రభుత్వ వ్యవస్థలో అసమతుల్యతను సృష్టించిందని వాదించారు. అయితే, మరికొందరు ఆయన సంస్కరణలు దీర్ఘకాలంలో ప్రభుత్వ ఖర్చులను తగ్గించి, సామర్థ్యాన్ని పెంచుతాయని సమర్థించారు.

## నేలకొండపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళలా చూస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.ఎన్ని కష్టాలు ఉన్నా అభివృద్ధి కుంటుపడకుండా సంక్షేమాన్ని అందిస్తామని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలకు అందిస్తున్నామని ఆయన చెప్పారు.రాష్ట్రంలో రైతులు పండించిన సన్న వడ్లకు మద్ధతు ధర తోపాటు ఐదువందల బోనస్ ఇచ్చామని ఆయన తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.కారు కూతలు కూసే నాయకులకు రానున్న రోజుల్లో కర్రు కాల్చి వాతలు పెట్టక తప్పదని ఆయన అన్నారు.

## జూలై 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జూన్ 5, (న్యూస్ పల్స్) కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. పార్లమెంటు వర్షాకాల సమావేశాల షెడ్యూల్ విడుదల చేసింది. జులై 21వ తేదీ నుంచి ఆగస్ట్ 12వ తేదీ వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఒకవైపు.. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చకు పట్టుబడుతున్న ప్రతిపక్షాలు.. పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కేంద్రం నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. అయితే నిబంధనల ప్రకారం పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే అన్ని అంశాలపై చర్చించవచ్చని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించి.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫార్సు చేసినట్లు కిరణ్ రిజిజు వెల్లడించారు.ఈ క్రమంలోనే పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆపరేషన్ సిందూర్ గురించి పూర్తి సమాచారం ప్రజలకు వెల్లడించాలని.. ఆపరేషన్ సిందూర్ గురించి పార్లమెంటులో చర్చించాలని పట్టుబడుతున్న ప్రతిపక్ష పార్టీలు.. ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసిన విషయం కూడా తెలిసిందే.ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.. తాము నిబంధనల ప్రకారం వర్షాకాల సమావేశాల్లోనే అన్ని అంశాలపై చర్చించవచ్చని వెల్లడించారు. దీంతో ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్ అయిన ఆపరేషన్ సిందూర్‌ను పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ తొలి ప్రాధాన్యతా అంశంగా మారనుంది. అయితే ఆపరేషన్ సిందూర్ గురించి పార్లమెంటు ఉభయ సభల్లో చర్చిస్తే.. సభలు ఎంతవరకు సజావుగా సాగుతాయి అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందిఆపరేషన్ సిందూర్ జరిగినప్పటి నుంచి.. దానిపై చర్చించేందుకు స్పెషల్ పార్లమెంట్ సెషన్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సహా దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కేంద్రంలోని మోదీ సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం అందుకు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలోనే పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించిన షెడ్యూల్ రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే నరేంద్ర మోదీ సర్కార్‌ను నిలదీయాలని విపక్షాలు భావిస్తున్నాయి. మరోవైపు.. గత కొన్ని రోజులుగా ఆపరేషన్ సిందూర్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

## కామాక్షి పీఠం పీఠాధిపతి కామేశ మహర్షి కన్నుమేత



అమలాపురం కామాక్షి పీఠం పీఠాధిపతి కామేశ మహర్షి కన్ను మూసారు. గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు స్వామీజీ కన్నుమూసారు. ఆరు నెలలుగా స్వల్ప అనారోగ్యంతో ఉన్నారు. కామాక్షి పీఠాధిపతి పూర్తి పేరు బెహరా ఎర్రం రాజు కామేశ మహర్షి. వందలాదిమంది అనాధ పిల్లలకు తన ప్రేమ మందిరంలో ఆశ్రయం కల్పించి వారి ఆలనా పాలన చూసారు.

## నేను విన్నాను... నేను ఉన్నాను అంటున్న కేటీఆర్




హైదరాబాద్, జూన్ 5, కేటీఆర్, జగన్ మోహన్ రెడ్డి ప్రసిద్ధ డైలాగ్ "నేను విన్నాను... నేను ఉన్నాను"ను ఒక ఇంటర్వ్యూ లేదా బహిరంగ సమావేశంలో ఉటంకించారని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఈ డైలాగ్ జగన్ 2019 ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో విస్తృతంగా ఉపయోగించిన "నేను విన్నాను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) కొన్ని రోజులుగా సహనం కోల్పోతున్నారు. ఓటమి తర్వాత కేటీఆర్ వైఖరిలో చాలా మార్పులు వచ్చాయి. అప్పటి వరకు డీసెంట్ నేత అనుకున్న అందరూ ఆయన నోటివెంట వస్తున్న మాటలు చూసి షాక్ అవుతున్నారు. తాజాగా ఆయన తన మిత్రులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డైలాగులను ఉటంకిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇవి రాజకీయ వర్గాల్లో సంచలనం రేకెత్తించాయి. సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ డైనమిక్స్‌పై కొత్త చర్చకు దారితీసింది.కేటీఆర్, జగన్ మోహన్ రెడ్డి ప్రసిద్ధ డైలాగ్ "నేను విన్నాను? నేను ఉన్నాను"ను ఒక ఇంటర్వ్యూ లేదా బహిరంగ సమావేశంలో ఉటంకించారని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఈ డైలాగ్ జగన్ 2019 ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో విస్తృతంగా ఉపయోగించిన "నేను విన్నాను? నేను ఉన్నాను" అనే నినాదం నుంచి పుట్టింది, ఇది మొదట వైఎస్ రాజశేఖర రెడ్డి బయోపిక్ "యాత్ర" సినిమాలో ప్రముఖంగా వినిపించింది.2023లో ఒక యూట్యూబర్ సందీప్‌తో జరిగిన ఇంటర్వ్యూలో కేటీఆర్, జగన్‌తో తన వ్యక్తిగత స్నేహాన్ని ప్రస్తావిస్తూ, వారిద్దరూ దావోస్ పర్యటనలో రెండు గంటల పాటు కలిసి డిన్నర్ చేశామని చెప్పారు. ఈ సందర్భంలో జగన్‌ను "పెద్దన్న లాంటి వాడు" అని సంబోధించారు. ఈ స్నేహం, రాజకీయ సందర్భంలో జగన్ డైలాగులను కేటీఆర్ ఉపయోగించడానికి ఒక నేపథ్యంగా కనిపిస్తుంది. 2025 మార్చి 23న ఒక ఎక్స్ పోస్ట్‌లో, కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులను ఉత్తేజపరిచిందని, ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని పేర్కొన్నారు.కేటీఆర్ జగన్ డైలాగులను ఉపయోగించడం వెనుక రాజకీయ వ్యూహం కనిపిస్తుంది. 2023 తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఓటమి తర్వాత, కేటీఆర్, జగన్ ఇద్దరూ తమ పార్టీలను పునర్నిర్మించే ప్రయత్నంలో ఉన్నారు. కేటీఆర్, జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా, వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారుల మనోభావాలను ఆకర్షించే ప్రయత్నం చేసి ఉండవచ్చు, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సమానమైన రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో. జగన్ యొక్క "నేను విన్నాను? నేను ఉన్నాను" డైలాగ్ ప్రజల సమస్యలను ఆలకించడం, వారికి అండగా ఉండటం అనే సందేశాన్ని సూచిస్తుంది. కేటీఆర్ ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా తెలంగాణలో ప్రజలతో తన సాన్నిహిత్యాన్ని, వారి సమస్యల పట్ల తన నిబద్ధతను చాటి ఉండవచ్చు. అలాగే, ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా జగన్‌తో తన స్నేహాన్ని, రాజకీయ సహకారాన్ని హైలైట్ చేసే ప్రయత్నం కూడా కనిపిస్తుంది.కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ఒక ఎక్స్ పోస్ట్‌లో, "జగన్ అన్న డైలాగ్ కేటీఆర్ గారు చెప్తే ఫైర్" అని పేర్కొన్న యూజర్, ఈ వ్యాఖ్యలు వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులను ఉత్తేజపరిచాయని తెలిపారు. ఈ డైలాగ్ వైరల్ కావడంతో, రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో కేటీఆర్ వ్యూహాత్మకంగా జగన్ ఇమేజ్‌ను ఉపయోగించుకున్నారనే చర్చ మొదలైంది.అయితే, ఈ వ్యాఖ్యలు కొంత వివాదాన్ని కూడా రేకెత్తించాయి. 2024లో ఒక నివేదిక ప్రకారం, కేటీఆర్, జగన్ ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా రాజకీయ ప్రచారం చేయడంలో ఓడిపోయారని, వారి సోషల్ మీడియా వ్యూహాలు ఓట్లుగా మారలేదని విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం కొందరు సోషల్ మీడియా ఆధారిత రాజకీయ ఆకర్షణగా చూస్తున్నారు, మరికొందరు దీనిని రాజకీయ స్నేహానికి సంకేతంగా భావిస్తున్నారు."నేను విన్నాను? నేను ఉన్నాను" డైలాగ్ జగన్ రాజకీయ ఇమేజ్‌కు సినిమాటిక్ ఆకర్షణను జోడించింది. ఈ డైలాగ్ మొదట "యాత్ర" సినిమాలో వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్రలో మమ్ముట్టి చెప్పగా, జగన్ తన పాదయాత్రలో దీనిని రాజకీయ నినాదంగా మార్చారు. ఈ డైలాగ్ 2022లో మహేష్ బాబు నటించిన "సర్కారు వారి పాట" సినిమాలో కూడా ఉపయోగించబడింది, దీనిపై వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు.కేటీఆర్ ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా, జగన్ యొక్క రాజకీయ, సాంస్కృతిక ప్రభావాన్ని తెలంగాణ సందర్భంలో ఉపయోగించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తుంది. ఈ డైలాగ్ యొక్క సినిమాటిక్, రాజకీయ నేపథ్యం దానిని సోషల్ మీడియాలో వైరల్‌గా మార్చడానికి దోహదపడింది. ఇక ఇప్పుడు ఎవరినీ వదిలి పెట్టం.. విదేశాల్లో ఉన్నా పట్టుకొస్తా.. అంటూ కేటీఆర్ జగన్ డైలాగులు చెబుతున్నారు.ఇప్పుడు నేతలు చెబుతున్న డైలాగులన్నీ అధికారులను బెదిరించేందుకే. కేసీఆర్ సర్కారే దీనికి మొదట తెరతీసింది. ఏపీలో జగన్ కూడా అధికారులను రాజకీయాలకు వాడుకున్నారు. అధికారం కోల్పోగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, టీడీపీ అదే పనిచేస్తున్నాయి. దీంతో ఇప్పుడు ప్రతిపక్ష నేతలు గగ్గోలు పెడుతున్నారు. అధికారులను తమ దారికి తెచ్చుకునేందుకే ఇలాంటి డైలాగులు కొడుతున్నారు.

## బలహీనులపై దాడి పోలీసులకే అవమానం

నిర్మల్ పోలీసులు ఓ వృద్ధ రైతును మెడపెట్టి బయటకు గెంటేసిన వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కలకలానికి కారణం అయింది. భూభారతి చట్టం తెచ్చినందున నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల్లో తన సమస్యను చెప్పుకునేందుకు నిర్మల్ జిల్లాలో ఓ రైతు ఎమ్మార్వో ఆఫీసుకు వచ్చాడు. అక్కడ ఉన్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆ వృద్ధరైతును మెడపట్టి బయటకు గెంటేశారు. ఈ దృశ్యాలు వైరల్ అయ్యాయి. దీంతో ప్రభుత్వంపై అందరూ విరుచుకుపడ్డారు. ఆ పోలీసును సస్పెండ్ చేశారు. కానీ జరగాల్సినా నష్టం జరిగింది.

ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వాలు చేసే తప్పులను సవరించుకోవడానికి వారు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. తప్పు ప్రభుత్వం, అధికారులు చేస్తారు.. బాధితులుగా ప్రజలు నిలుస్తారు. ఇలాంటి వారు ఆఫీసులకు వచ్చినప్పుడు ఛీత్కారాలు ఎదురవుతాయి. తప్పు చేసిన వాడే దిద్దడానికి సతాయిస్తాడు. ఇలాంటి విషయాల్లో ప్రజలకు కోపం వస్తుంది. ఇలాంటి సామాన్యుల విషయంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ చూపించాలి. అది వారి బాధ్యత కూడా. కానీ నిర్మల్ లో రాంచందర్ అని అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ అన్ని హద్దులూ దాటిపోయారు. 90 ఏళ్ల వృద్ధుడిపై ప్రతాపం చూపించారు.సామాన్యులపై జులుం ప్రదర్శించడం మాత్రం పోలీసుల ఇమేజ్ ను మసక బారుస్తుంది.

## సంతోష్ నగర్ కార్పోరేటర్ మృతి



హైదరాబాద్ పాతబస్తీ సంతోష్ నగర్ కార్పొరేటర్ ముజఫర్ హుస్సేన్ గుండెపోటు తో మృతి చెందారు. కాంచన్ బాగ్ ఒవైసీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందారు. సంతోష్ నగర్ కార్పొరేటర్ ముజఫర్ మృతి ని ఒవైసీ ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు.

## కారు, బైకు ఢీ..ముగ్గురికి తీవ్ర గాయాలు నల్గోండ



నల్గొండశాలిగౌరారం మండలం పెరిక కొండారం గ్రామ చివరలో హైవే పై రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదు నుండి అర్వపల్లి సైడ్ వెళుతున్న కారు. అరవపల్లి నుండి నకిరేకల్ వైపు వస్తున్న పల్సర్ బైక్ను కారు రాంగ్ రూట్లో వెళ్లి ఢీకొట్టింది. ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులతో పరిస్థితి విషమంగా ఉండడంతో 108 సహాయంతో ఆసుపత్రులకు తరలించారు.

## వనమహోత్సవంలో పాల్గోన్న ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భంగా దెందులూరు మండలం జోగన్నపాలెం , ముప్పవరం , దెందులూరు జడ్పీ హై స్కూల్ నందు జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు , కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తొక్కిసలాటల్లో 189 మంది మృతి







హైదరాబాద్, జూన్ 5, దేశంలో గత ఏడాది కాలంలో పలు తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ విషాధ ఘటనల్లో ఇప్పటివరకు 182 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొన్ని వందల మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటిదాకా 11 మంది మృతి చెందారు. గతేడాది ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా సందర్భంగా న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన దగ్గరి నుంచి తాజా ఘటన వరకు ఏమేం ఘటనలు జరిగాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఐపీఎల్ విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలవాలని దేశవ్యాప్తంగా 18 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశలు నెరవేరుస్తూ.. మంగళవారం ఆర్సీబీ పంజాబ్‌పై జయభేరి మోగించి.. కప్‌ను ముద్దాడింది. ఈ నేపథ్యంలోనే ఆర్సీబీ జట్టుకు బెంగళూరులో ఘన సన్మానం చేశారు. అయితే ఆర్సీబీ విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్రగ్భ్రాంతిని కలిగించింది. ఈ ఘటనలో ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే దేశంలో గత ఏడాది కాలంగా జరిగిన 6 తొక్కిసలాట ఘటనల్లో 182 మంది మృతి చెందారు. మరికొన్ని వందల మంది గాయాల పాలయ్యారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో 18 మంది, మహా కుంభమేళాలో 30 మంది, గోవా ఆలయంలో ఆరుగురు, తిరుపతిలో ఆరుగురు, హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద ఒకరు, హత్రాస్ సత్సంగ్ 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట

ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన దేశ రాజధానిలోని న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో 11 మంది మహిళలు, ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళాకు వెళ్లేందుకు రైళ్ల కోసం వేచి ఉన్న ప్రయాణికులు.. ఒక్కసారిగా గందరగోళానికి గురై పరుగులు తీయడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. స్టేషన్‌లోని 14, 15 ప్లాట్‌ఫారాలను కలిపే ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై కొంతమంది ప్రయాణికులు జారిపడటంతో ఈ విషాదం జరిగింది. రైలు బయలుదేరడంలో ఆలస్యం, ప్రతి గంటకు 1500 జనరల్ టికెట్ల విక్రయించడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా రైలు ప్లాట్‌ఫారాలు మారినట్లు తప్పుడు ప్రకటనలు రావడం ప్రయాణికుల్లో గందరగోళం సృష్టించడంతో.. అది ఈ తొక్కిసలాటకు దారితీసినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా తొక్కిసలాట

144 ఏళ్లకోసారి జరిగే మహా కుంభమేళా సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది మరణించగా.. 60 మంది గాయపడ్డారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా అమృత్ స్నానం చేసేందుకు కోట్లాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది.

గోవా ఆలయంలో తొక్కిసలాట

ఉత్తర గోవాలోని షిర్‌గావ్‌లో జరిగిన వార్షిక లైరై దేవి జాతర (ఊరేగింపు)లో తొక్కిసలాట జరగడంతో కనీసం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. రాజధాని పనాజి నుంచి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ దేవి లైరై ఆలయం వద్ద ఈ వార్షిక ఉత్సవం నిర్వహించగా.. దాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అధిక రద్దీ, సరిపడా భద్రతా బలగాలు లేకపోవడం గందరగోళానికి దారితీసి తొక్కిసలాటకు కారణమైందని వార్తలు వెలువడ్డాయి.

తిరుపతి తొక్కిసలాట

ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల టోకెన్ల పంపిణీ సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు ప్రాణాలు విడిచారు. ఈ ఏడాది జనవరి 8వ తేదీన తిరుపతిలోని విష్ణు నివాసం వద్ద వైకుంఠ ద్వార సర్వదర్శనం, భక్తుల కోసం ప్రత్యేక దర్శనం, టోకెన్ల పంపిణీ సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. 10 రోజుల పండుగ కోసం దర్శనం టోకెన్లను జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి పంపిణీ చేయాల్సి ఉండగా.. అర్ధరాత్రి నుంచే కౌంటర్ల వద్ద వేలాది మంది భక్తులు చేరుకున్నారు. దీంతో టికెట్ కౌంటర్ల వద్ద తీవ్ర గందరగోళం చెలరేగడంతో తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. క్యూ లైన్లలో ఉన్న ఒక మహిళకు ఆరోగ్యం బాగోలేదని సహాయం చేయడానికి గేటు తెరవగా.. భక్తుల గుంపు మొత్తం ఒకేసారి ముందుకు దూసుకురావడంతో గందరగోళం చెలరేగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

సంధ్యా థియేటర్ తొక్కిసలాట

గతేడాది డిసెంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఉన్న సంధ్యా థియేటర్‌లో పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. హీరో అల్లు అర్జున్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు థియేటర్ వద్ద గుమిగూడటంతో మెయిన్ గేటు విరికిగిపోయింది. ప్రేక్షకులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో 35 ఏళ్ల మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె 9 ఏళ్ల కొడుకు తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అతడ్ని సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. ఇటీవలె డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు.

హత్రాస్ సత్సంగ్ తొక్కిసలాట

గతేడాది జూలైలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో ఉన్న భోలే బాబా అని పిలువబడే నారాయణ్ సాకర్ హరి సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాట పైన చెప్పిన అన్ని ఘటనల కంటే చాలా పెద్దది. ఈ సత్సంగ్‌లో భారీగా భక్తులు గుమిగూడినపుడు తీవ్ర గందరగోళం చెలరేగింది. దీంతో తొక్కిసలాట జరగ్గా.. అక్కడ 121 మంది మరణించారు. సత్సంగ్ నిర్వాహకులు 80 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేయగా.. అంచనాలకు మించి ఏకంగా 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

సింహాచలంతొక్కిసలాట

విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి జరిగింది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా, ఒకరు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. తెల్లవారుజామున సింహాచలంలో 3:30 గంటలకు ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షం కురిసింది.దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ కౌంటర్ వద్ద ఇటీవల నిర్మించిన గోడ కుప్పకూలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మరోవైపు భారీ ఈదురుగాలుల ధాటికి రేకులు, ఐరన్ పైపులు పడడంతో గోడ కూలిపోయింది. మహిళ ఆర్తనాదాలతో ఆలయ సిబ్బంది ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు.

## గులాబీలో దెయ్యాలు మాయమైనట్టేనా

హైదరాబాద్, జూన్ 5, ఃఖీూ పార్టీలో ఏం జరుగుతోంది.

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో ఏం జరగబోతోంది. కవిత విషయంలో నెక్స్ట్ ఏంటి.. షోకాజ్ నోటీసులు ఇస్తారా.. ఇవ్వరా.., కవితపై చర్యలు తీసుకుంటారా లేదా.. ఇంతకీ కవిత కొత్త పార్టీ పెడుతుందా.. ఇలా ఎన్నో ప్రశ్నలు .. ఇన్నాళ్లు లక్షలాది మెదళ్లను కదిలిస్తూనే ఉన్నాయి. కానీ తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే..ఈ ప్రశ్నలకు సమాధానం మాత్రం దొరకదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.మే 2 వతేదిన బీఆర్ ఎస్ పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ కు ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత లేఖరాశారు. మైడియర్ డాడీ అంటూ మొదలుపెట్టి, మీరు అలా మాట్లాడటం బాగుంది, కానీ ఇలా కూడా మాట్లాడవలసింది. బిజెపితో దోస్తీ అనే అనుమానం రాకుండా విమర్శల డోస్ పెంచాల్సింది. అంటూ బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై , పార్టీలో అనుమానాలు , కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై లేఖలో వివరిస్తూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు..మే 22వ తేది.. సరిగ్గా లేఖ రాసిన ఇరవైరోజుల తరువాత కవిత రాసిన లేఖ లీకైయ్యింది. మీడియా చేతికి కవిత తండ్రికి రాసిన సీక్రెట్ లేఖ చిక్కింది. ఇంకేముంది వరుస కథనాలతో మీడియా హోరెత్తించింది. పార్టీలో ఇన్నాళ్లు గుట్టుచప్పుడుకాకుండా ఉన్న లోపాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. మే 23వ తేది.. అమెరికా పర్యటన తిరుగు ప్రయాణంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కవిత మీడియాతో మాట్లడారు. తాను రాసిన లేఖ లీక్ పై ప్రశ్నించిన మీడియా సైతం అవక్కాయ్యేలా సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. తన తండ్రి కేసీఆర్ దేవుడు అంటూ మొదలుపెట్టి, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయి, పార్టీ నుండి కోవర్టులను బయటకు పంపాలి. తాను తన తండ్రికి రాసిన లేఖను లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.మే 29వ తేది.. నేను జైలులో ఉన్నప్పుడు బిజెపిలో బిఆర్ ఎస్ విలీనం చేసేందుకు సిద్ధమైయ్యారు. ఆ ప్రయత్నాన్ని నేనే అడ్డుకున్నానంటూ తెలంగాణ రాజకీయాల్లో గ్రానేడ్ పేల్చింది. నా జోలికొస్తే బాగోదు. నాపై విదేశాల నుండి బీఆర్ ఎస్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారంటూ మీడియా చిట్ చాట్ లో తీవ్ర పదజాలంతో సొంత పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు కవిత. కేసీఆర్ కు నోటీసులు ఇస్తే స్పందించలేదు కానీ, మరో నేతకు నోటీసులు ఇస్తే నానా హంగామా చేస్తారా అంటూ నేరుగా అన్న కేటీఆర్, బావ హరీష్ రావులను టార్గెట్ చేశారు. ఇదే చివరిగా బీఆర్ ఎస్ పార్టీపై కవిత చేసిన విమర్శలు. నేరుగా మీడియా కెమెరాల ముందు ఓసారి, చిట్ చాట్ పేరుతో మరోసారి సొంత పార్టీలో పరిణామాలపై విరుచుకుపడిన కవిత, ఆ దెయ్యాల వల్లే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ధిక్కార స్వరంతో మాట్లాడిన కవిత. ఆ తరువాత మూడు సార్లు మీడియా సమావేశాల్లో మాట్లాడినా, ఎక్కడా పార్టీ ఊసే తేలేదు. దెయ్యాల విషయం తేల్చాలంటూ ప్రశ్నించలేదు. లేఖ లీకు వీరుల మాటెత్తలేదు. ఇదిలా ఉంటే గతంలో ఎన్నడూ లేనట్లుగా మే 31వ తేది తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభించారు. కేసీఆర్ కు కాళేశ్వరంపై నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణకు నోటీసులు ఇవ్వడమేనంటూ, ఈనెల 4వ తేదిన మహాధర్నాకు పిలుపునిచ్చారు.ఇలా పార్టీపై తీవ్ర ధిక్కార స్వరంతో మే 23వ తేదిన మొ?దలైన కవిత ఎపిసోడ్ కు కేవలం ఆరే ఆరు రోజుల్లో గతనెల 29వ తేదితో బ్రేక్ పడింది. ఈ బ్రేక్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనేది క్లారిటీ లేదుకానీ ,ఒక్కటైతే స్పష్టమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతన్నారింతన్నారే.. అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో బిఆర్ ఎస్ లో లీకు వీరులపై చర్యలు తీసుకుంటారు, లేదా కవితకు షోకాజ్ ఇస్తారు అనే ప్రచారం జరిగింది. వడ్డించేవాడు మనవాడైతే.. బంతిలో చివరిన కూర్చున్నా అన్నీ అందుతాయనే సామతే ఉండేనే ఉంది. అచ్చం ఆ సామెతను తలదన్నేలా ., కవిత ఎపిసోడ్ ముగిసిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. చిట్ చాట్ లో మాట్లడిన మాటలపై షోకాజ్ ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చు. కానీ శంషాబాద్ ఎయిర్ పోర్టు సాక్షిగా మీడియా కెమెరాల ముందు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు అంటూ పార్టీ పరువు పోయేలా మాట్లడారు కవిత. కేసీఆర్ ను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ అధినేత పార్టీ నడుపుతున్న తీరునే ప్రశ్నించారు. ఇలా పార్టీ లైన్ దాటినా మరి షోకాజ్ ఎందుకు ఇవ్వలేదనేవారు లేకపోలేదు. అదే మరో నేత బిఆర్ ఎస్ కవితలా విమర్శలు చేస్తే పార్టీ నుండి సాగనంపి వారం దాటేది అన్నవారు లేకపోలేదు. బిఆర్ ఎస్ పార్టీలో తన తండ్రి చుట్టూ దెయ్యాలున్నాయి అంటూ మొదలైన కవిత ఆగ్రహం, తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఏర్పాటుతో వేరు కుంపటి పెట్టడం, కేసీఆర్ కు జాగృతి రెండో కన్ను అనడం, జాగృతీ జిల్లా నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో బీఆర్ ఎస్ కు దూరమైయ్యారు.తాజాగా మరో అడుగు ముందుకేసి బీఆర్ ఎస్ బాస్ నోటీసులకు నిరసనగా, బీఆర్ ఎస్ చేయాల్సిన నిరసనలు తాను బుజానకెత్తుకుని, జాగృతి ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునివ్వడం చూస్తుంటే, బీఆర్ ఎస్ లో కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను జాగృతీ మంత్రంతో వదిలించినట్లయ్యిందనే విమర్శలొస్తున్నాయి. సొంత కుంపటి కోసం ఇంత రాద్ధాంతం అవసరమా అనే వాదనలు విపిస్తున్నాయి.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

### ఏపిఎమ్ ఫరీద్ ఖాన్

కౌతాళం ప్రతి ఒక్కరు తమ బాధ్యత తీసుకొని కుటుంబానికి ఒకటి చొప్పన మొక్కలు నాటాలని ఏపిఎం ఫరీద్ ఖాన్. మండల సమైక్య అధ్యక్షురాలు పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం ప్రాంగణంలో మొక్కలు నాటారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు ఎంత బాగా నాటితే ఆ పరిసరాలు బాగుంటాయని మానవులు పీల్చుకునే గాలితో పాటు చెట్లను నుంచి వచ్చే గాలి ఆరోగ్యం కు ఎంతో దోహద పడుతుందని అన్నారు. కాబట్టి మండలంలో ప్రతి కుటుంబం నుంచి ఒక్కొక్క చెట్టును నాటి వాటి పరిరక్షణను కాపాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ అకౌంటెంట్ మంజునాథ్, తులసి. మల్లె ప్రభ. కవిత.మహిళా సంఘం సభ్యులు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరగబోతోంది

హైదరాబాద్, జూన్ 5, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనమని చాలామంది భావిస్తారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అవినీతి, నాణ్యతా లోపాలకు నిలయంగా ఆరోపిస్తోంది. ఈ ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని గులాబీ నేతలు అంటుంటే, ఇది మొత్తం అవినీతిమయం అని హస్తం నేతలు విమర్శిస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో, ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలున్నాయని, డిజైన్‌లో తప్పులున్నాయని, అంచనాలు పెంచేశారని, భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం మార్చి 2024లో ఒక జుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏకసభ్య కమిషన్‌గా ఏర్పాటు చేయబడిన దీనికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ అధిపతిగా వ్యవహరిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రధాన ఆరోపణలు

మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, పంపుహౌస్‌లు మునిగిపోవడం వంటి సంఘటనలు ప్రాజెక్టు డిజైన్‌లో, నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తిచూపుతున్నాయి.

ప్రాజెక్టు అంచనా వ్యయం ప్రారంభంలో వేల కోట్ల రూపాయలు ఉండగా, అది లక్ష కోట్ల రూపాయలకు పైగా పెరిగింది. ఇందులో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలుఉన్నాయని, తక్కువ నాణ్యత కలిగిన సామగ్రిని ఉపయోగించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ఇందులో ముఖ్య నేతలకు లబ్ధి చేకూరిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ పాత్రపై విచారణ

తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలోనే ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఆయనే స్వయంగా ఈ ప్రాజెక్టును ఒక ఇంజినీర్‌గా రూపొందించారన్న ప్రచారం విస్తృతంగా సాగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం సహా అన్ని విషయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషించారన్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భావన. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, అంచనాల పెంపు, నిధుల్లో అవినీతి వంటి వాటిపై విచారణ జరిపేందుకు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని మొదట నోటీసుల్లో పేర్కొంది. అయితే, కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని జూన్ 11కు మార్చింది. ప్రాజెక్టు రూపకల్పన దశ నుండి ప్రాజెక్టు ప్రారంభం వరకు జరిగిన అన్ని అంశాలపై కేసీఆర్‌ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రాజెక్టు నిర్ణయాలు, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఆయన పాత్రపై ఆరా తీయనుంది.తెలంగాణ ఏర్పడిన తొలి ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణ పనుల పర్యవేక్షణ, అంచనాల పెంపు, పర్యవేక్షణ లోపాలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం వెనుక గల కారణాలు, నిధుల్లో అవకతవకల ఆరోపణలు వంటి అంశాలపై కాళేశ్వరం కమిషన్ విచారణ జరపనుంది. జూన్ 9వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టు అమలులో మాజీ మంత్రి హరీశ్ రావు పాత్ర, ఆయన నిర్ణయాలు, బాధ్యతలపై కమిషన్ దృష్టి సారించనుంది.కేసీఆర్ తొలి కేబినెట్‌లో ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, వ్యయ అంచనాలు, ఆర్థిక శాఖ అనుమతుల జారీ, నిధుల పంపిణీ, బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక అవకతవకలపై ఆరోపణలు వంటి అంశాలపై విచారణకు ఈటల రాజేందర్‌ను కమిషన్ ప్రశ్నించనుంది. జూన్ 6వ తేదీన విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ నోటీసుల్లో పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈ విచారణ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు మరింత చర్చకు దారితీసింది.

## సిరాజ్ నెట్ వర్క్ పై ఫోకస్

హైదరాబాద్, జూన్ 5,విజయనగరం బాంబు పేలళ్ల కుట్ర కేసులో మరికొన్ని పేర్లు బయటకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటలిజెన్స్ తో పాటు ఎన్ఐఏ అధికారుల విచారణలో మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. విజయనగరంతో పాటు హైదరాబాద్, వరంగల్, బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో బాంబ్ బ్లాస్ట్ లు చేయడానికి ప్లాన్ వేసిన సిరాజ్ గ్యాంగ్ కు పేలుడు పదార్థాల కొనుగోలుకు సంబంధించిన నిధులు ఇమ్రాన్ అక్రమ్ పంపినట్లు తేలింది. ఇమ్రాన్ అక్రమద్ హైదరాబాద్. అయితే ఇమ్రాన్ సౌదీలో సెటిలయ్యాడు. సిరాజ్ ఏర్పాటు చేసిన అహీం గ్రూపునకు సంబందించి ఆకర్షితుడైన ఇమ్రాన్ ఎంత డబ్బులు అయినా పేలుడు సామగ్రి కొనుగోలుకు పంపుతానని సిరాజ్ తో చెప్పినట్లు తేలింది. ఇమ్రాన్ అక్రమ్ సిరాజ్ కు సౌదీ లో ఉండి ఆర్థిక సహాకారం అందించగా, వరంగల్ కు చెందిన ఫర్హాన్ మొహియుద్దీన్ తో పాటు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన బదర్ తో పాటు మరికొందరు సిరాజ్ గ్యాంగ్ లో యాక్టివ్ గా ఉన్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. గత ఏడాది చివరలో ముంబయి, ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీకి వెళ్లిన సిరాజ్ పలువురిని కలిశారు.అద్నార్ ఖురేషీ, దిల్షన్, మోషిన్ షేక్, జస్సీర్, షమద్, అమీర్ అన్సారీలో సిరాజ్ భేటీ అయి మాట్లాడినట్లు కౌంటర్ఇం లిజెన్స్ అధికారులు, ఎన్ఐఏ అధికారులు తేల్చారు. వారితో సిరాజ్ ఏం మాట్లాడారు? వారిని సిరాజ్ ఎలా ఉపయోగించుకోవాలనుకున్నాడు? అన్న దానిపైనే ప్రస్తుతం అధికారులు దర్యాప్తు కొనసాగుతుంది సిరాజ్, సమీర్ ల కదలికలను ముందుగా గుర్తించడంతో బాంబుపేలుళ్ల కుట్ర భగ్నమయింది. ఈ ఇద్దరికి అన్ని రకాలుగా సహకారం అందించిన వారిపైనే ఇప్పుడు ఎన్ఐఏ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇంకా ఎవరెవరి ఖాతాలో నిధులు ఏమైనాజమ అయ్యాయా? సిరాజ్ తో పాటు ఇంకా ఎవరైనా పేలుడు పదార్థాలు కొనుగోలు చేశారా? అన్న కోణంలో ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విజయనగరం పోలీసులు నమోదు చేసిన ఈ కేసును ఎన్ఐఏ అధికారులు తీసుకుని దేశ వ్యాప్తంగా సిరాజ్ నెట్ వర్క్ ను ఛేదించాలన్న భావనలో ఉన్నారు. విదేశీ హ్యండర్లను గుర్తించడంతో పాటు దేశంలోని పలు ప్రాంతంలో ఉన్న స్లీపర్ సెల్స్ ను తమ కస్టడీలోకి తీసుకోవడం ద్వారా మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశముందని ఎన్ఐఏ అధికారులు భావిస్తున్నారు

# రేషన్... పరేషాన్...

కరీంనగర్, జూన్ 5, సన్నబియ్యానికి తెలంగాణలో డిమాండ్ పెరిగింది. తెలంగాణలో రేషన్ షాపుల ముందు ప్రజలు బియ్యం తీసుకోవడానికి పడిగాపులు కాస్తున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడలేక సంచులు, చెప్పులు పెడుతున్నారు. ఒక వ్యక్తికి రేషన్ ఇచ్చేందుకు దాదాపు 30 నిమిషాల సమయం పడుతుందని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఉదయం ఆరు గంటల నుంచే క్యూలో నిల్చొని, సర్వర్ ప్రాబ్లం ఉండడంతో గంటల తరబడి క్యూ లైన్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎందుకు ఆలస్యమవుతుందని రేషన్ డీలర్ లను నిలదీయగా, సర్వర్ ప్రాబ్లం ఉందని సాంకేతిక నిపుణులు వచ్చి సరి చేసేవరకు ఏం చేయలేమని సమాధానం ఇస్తున్నారు. కూలి పనులు, ఉద్యోగాలు మానుకొని లైన్ లో నిలుచుంటున్నామని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేముందు సాంకేతిక లోపాలను సరిచేసుకోవడం తెలియదా అంటూ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రేషన్ ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది. రేషన్ దుకాణాల్లో తెలుపు రంగు రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రజలు హ్యాపీ ఫీలవుతున్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇచ్చేటప్పుడు ఇంతటి రష్ ఉండేది కాదని రేషన్ దుకాణాల డీలర్లు చెబుతున్నారు. చాలా వరకూ బియ్యాన్ని తీసుకునే వారు కాదని, కొందరు తీసుకున్న బియ్యాన్ని బయట వ్యాపారులకు విక్రయించే వారని చెబుతున్నారు.సన్న బియ్యం కావడంతో... సన్న బియ్యం కావడంతో అందులోనూ ఉచితంగా ఇవ్వడం, ఇంట్లో ఎంత మంది ఉన్నప్పటికీ ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తుండటంతో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్పయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అందులో రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలకోట్ల రూపాయలను ఖర్చుచేస్తుంది. అదనంగా ప్రభుత్వం పై మూడు కోట్ల రూపాయలు భారం పడినప్పటికీ గతంలో అరవై శాతం మంది మాత్రమే రేషన్ బియ్యం తీసుకునే వారని, ఇప్పుడు వందశాతం మంది తీసుకోవడం పథకం సూపర్ సక్సెస్ అయిందని చెప్పడానికి ఉదాహరణ అని ప్రభుత్వ వర్గాలు అందనున్నాయి. ఇదే సమయంలో మూడు నెలల పాటు భారీ వర్షాలు, వరదలు ఉంటాయని భావించి మూడు నెలలకు ఒకేసారి సన్న బియ్యం ఇస్తుండటంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. అందుకే రేషన్ దుకాణాల వద్దకు క్యూ కడుతున్నారు. అనేక చోట్ల రద్దీ ఎక్కువగా ఉండటంతో బియ్యం తీసుకునేందుకు ఎక్కువ సమయంపడుతుంది.

# వరంగల్ మహాకాళి ఆలయానికి మహర్దశ

వరంగల్, జూన్ 5, వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయాన్ని గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా రూ.20 కోట్లతో ఆలయానికి నాలుగు వైపులా రాజగోపురాలు నిర్మిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బుధవారం భద్రకాళి వేద విద్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వెల్లడించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె పేర్కొన్నారు. కొత్తగా 14 ఆలయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇప్పటికే రూ.30 కోట్లతో భద్రకాళి ఆలయం చుట్టూ మాడవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవాదాయశాఖ స్థలంలో ఆలయ సంబంధిత పనులు చేపడుతుంటే అభ్యంతరాలు తెలపడం సరికాదన్నారు. అంతకుముందు, ప్రధానార్చకుడు శేషు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.వరంగల్ నగరానికి వాయువ్య దిశలో ఉన్న భద్రకాళి దేవాలయం కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన పురాతన, శక్తివంతమైన ఆలయాల్లో ఒకటి. సుమారు 625 ంఆలో చాళుక్యులచే నిర్మించబడి ఆ తర్వాత కాకతీయ చక్రవర్తులు దీనిని పునరుద్ధరించారని చరిత్రకారులు పేర్కొంటారు. ఈ ఆలయంలో కొలువైన భద్రకాళి అమ్మవారు ఉగ్రరూపంలో దర్శనమిస్తారు. అమ్మవారి విగ్రహం అద్భుతమైన శిల్పకళతో చెక్కబడిన ఏకశిలారూపం. ఆలయం పక్కన ఉన్న భద్రకాళి చెరువు ఆలయ ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఈ చెరువు కాకతీయుల కాలంలో వ్యవసాయానికి, తాగునీటికి ప్రధాన వనరుగా ఉండేది. ఈ ఆలయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తుంది. దేవీ శరన్నవరాత్రులు, దసరా వంటి పండుగలకు ఇక్కడ ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మావారి ఆశీస్సులు పొందుతారు. ప్రధాని మోదీ సహా.. పలువురు ప్రముఖులు ఈ ఆలయాన్ని సందర్శించారు. ఈ ఆలయం కాకతీయ వైభవాన్ని, నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది.

# నోటరీ ప్రాపర్టీ కొన్నారో... అంతే సంగతులు

హైదరాబాద్, జూన్ 5, హైదరాబాద్ నగరంలో నోటరీ స్థలాల కొనుగోళ్లు సర్వసాధారణం. అయితే అటువంటి స్థలాలకు నిర్మాణ అనుమతులు పొందడంలో కొనుగోలుదారులు తరచుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. నోటరీ స్థలాలకు పూర్తిస్థాయి చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు ఉండవు. కేవలం నోటరీ పత్రం ద్వారా అమ్మకందారునికి, కొనుగోలుదారునికి మధ్య లావాదేవీని ధృవీకరించినట్లు మాత్రమే అవుతుంది. ఇది రిజిస్టర్డ్ డాక్యుమెంట్ మాదిరిగా పటిష్టమైన చట్టపరమైన ఆధారం కాదు. కాబట్టి వీటి భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ అనుమతులు వంటివి మంజూరు చేయడానికి నిరాకరిస్తాయి. తాజాగా నోటరీ స్థలాల నిర్మాణ అనుమతులపై హైదరాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు కీలక ప్రకటన చేశారు.హైదరాబాద్ నగరంలో నోటరీ పత్రాలతో కొనుగోలు చేసిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలపై ప్రధాన కార్యాలయంలో జరిగిన పాలకమండలి సమావేశంలో వాడివేడిగా చర్చ జరిగింది. ఈ వివాదం ఒక ఆత్మహత్య కేసు తో ముడిపడి ఉండటంతో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ ఫిర్యాదుతో టౌన్‌ప్లానింగ్ అధికారులు బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ సింగ్ ఇంటిని ఏకపక్షంగా సీజ్ చేశారని, దాంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు సభలో చర్చ ప్రారంభించారు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేశారని, బాబా ఫసీయుద్దీన్ పాత్ర ఉందా? లేదా అనే విషయం విచారణలో వెలుగు చూస్తుందని వారు పేర్కొన్నారు.నోటరీ స్థలాలకు నిర్మాణ అనుమతులు ఇవ్వకపోవడంపై సభలో ప్రశ్నించినప్పుడు.. నగర ముఖ్య ప్రణాళికాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఉన్న స్థలాలకు మాత్రమే నిర్మాణ అనుమతులు మంజూరు చేయగలమన్నారు. నోటరీ స్థలాలకు అనుమతులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ వివరణపై మేయర్ విజయలక్ష్మితోపాటు పలువురు కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు అనుమతిచ్చే అధికారం లేనప్పుడు పేదల ఇళ్లను కూల్చే అధికారం కూడా లేదని మేయర్ విజయలక్ష్మి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది అధికారుల తీరుపై ప్రజలు, ప్రజాప్రతినిధుల్లో ఉన్న అసంతృప్తిని స్పష్టం చేసింది.హైదరాబాద్‌లో వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు తక్కువ ధరలకు లభిస్తున్నాయని నోటరీ స్థలాలను కొనుగోలు చేస్తుంటారు. అయితే, వీటిని చట్టబద్ధం చేయకపోవడం, నిర్మాణ అనుమతులు లభించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వంటి పథకాలు ప్రవేశపెట్టినా అవి పూర్తిగా సమస్యను పరిష్కరించలేకపోయాయి. ఈ అంశంపై భవిష్యత్తులో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# సింగరేణి బెస్ట్ పర్యావరణ గనిగా ఓసిపి1 ఎంపిక...

## ప్లాస్టిక్ ను నివారించండి ప్రకృతిని కాపాడండి.




కామన్ పూర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సింగరేణి ఆర్జీ3 ఓసి1 ఆపరేషన్స్ సైట్ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాజమాన్యం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓసి1 ప్రాజెక్టు అధికారి జే రాజశేఖర్ గని మేనేజర్ డి రమేష్, అడిషనల్ మేనేజర్ బైరి రమేష్, సంక్షేమ అధికారి పి సాయికృష్ణ, ఏఐటీయూసీ యూనియన్ పిట్ కార్యదర్శి డిటి రావు, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, అధికారులు, ఉద్యోగులతో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మనకోసం ప్రకృతిని ప్రేమించి భవిష్యత్తును పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి1 ముందుందని పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటడంతో పాటు, గని ఆవరణలో అటవీ జీవాల కోసం నీళ్లు ఏర్పాటు చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ సింగరేణిలో పర్యావరణ గనిగా ఓసీ1 ఎంపికై మొదటి స్థానంలో నిలిచి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ చే గని తరుపున ఓసి1 పర్యావరణ అధికారి కె.కిషన్ అవార్డు తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పర్యావరణ హితంకోరి వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడం, నీటి సంరక్షణ మొదలైన వాటికి సంబంధించి జీవనశైలిలో మార్పు యొక్క ప్రాముఖ్యతపై ఉద్యోగులకు అవగాహన కల్పించి సింగరేణి సంస్థ చైర్మన్ గారు విడుదల చేసిన సంబంధిత కరపత్రాలను అందజేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు

## -నేడు ఆయన జయంతి

చంద్ర రాజేశ్వరరావు భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామ్యవాదిగా, తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. రాజేశ్వరరావు తీరాంధ్ర ప్రాంతపు సంపన్న కమ్మ రైతు కుటుంబంలో జన్మించాడు. 28 సంవత్సరాలకు పైగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి 1992లో అనారోగ్యకారణాల వల్ల విరమించుకున్నాడు.అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డు తో సోవియట్ యూనియన్, 'ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్' అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయి. దేశ సమైక్యతను కాపాడడం కోసం బాబ్రీ మసీదు ను మ్యూజియంగా కాపాడాలని, రాజీ ఫార్ములా ప్రతిపాదించాడు. రాజేశ్వరరావు సంపన్న రైతు కుటుంబం నుండి వచ్చారు. అతను జూన్ 6, 1914 న భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం , కృష్ణా జిల్లా , మంగళపురం గ్రామంలో జన్మించాడు. అతను తన వైద్య విద్యను వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో, విశాఖపట్నంలోని వైద్య కళాశాలలో పొందాడు . అతను 1931లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా లో చేరాడు. ఆయన 1954, 1955లో ఆల్-ఇండియా కిసాన్ సభ (రైతుల లీగ్) ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. డిసెంబర్ 1964లో అతను జాతీయ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

మానవతా వాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే చిన్న కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించేవాడు. కారుగానీ, కార్యదర్శిగాని లేకుండానే పని నిర్వహించారు ఢిల్లీ లో వేసవిలో ఉష్ణోగ్రత భరించరానంత ఉన్నప్పటికీ కూలర్ కాని, ఎముకలు కొరికే చలి ఉన్నా హీటర్ కానీ వాడలేదు. పార్టీ క్యాంటీన్‌లో వాలంటీర్లతో కలిసే భోజనం చేసేవాడు. “నాకు ఆస్తిపాస్తులు లేవు. నేను ఎవరికీ ఏమీ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎవరి నుంచీ ఏమీ తీసుకోలేదు” అనేవాడు. పంచె కాలిపైకి కట్టి, నెత్తికి తలగుడ్డ చుట్టి గ్రామీణ ప్రజలతో కలిసిపోవడం ఆయన నైజం. గ్రాంథిక భాష వాడడు. ఎదుటివారు తన వైఖరిని, విధానాలను విమర్శించినా చాలా ఓపికతో వినేవాడు. మహిళలు సభలకు హాజరయ్యేందుకు వీలుగా రాత్రి వేళల్లో సమావేశాలు పెట్టవద్దని సూచించేవాడు. హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళేవాడు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవాడు. రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ 1994 ఏప్రిల్ 9న మరణించాడు. ఆయన స్మారకార్థం హైదరాబాదు శివార్లలోని కొండాపూర్‌లో ఉన్న చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీశ్రీ 1947లో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న చంద్రరాజేశ్వరరావును అనుసరించి ఎన్నికల సభల్లో పాల్గొనేవారు. ఈ సమయంలో చంద్ర రాజేశ్వరరావు నంద్యాల రాజకీయ సభలో శ్రీశ్రీని మొట్టమొదటి సారి మహాకవి అన్నారు, ఆ తర్వాత సాహిత్యలోకంలోనూ, సాధారణ ప్రజల్లోనూ కూడా శ్రీశ్రీకి మహాకవి అన్న బిరుదు స్థిరపడిపోయింది. ఆయన కుమారుడు చంద్ర చంద్రశేఖర్, మనవడు చంద్ర జైదీప్ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాల్లో ఉన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజేశ్వరరావు ఆ ఉద్యమ ధ్రువతారగా చిరస్మరణీయులు.

# మొక్కలు పెంచడం మనం దిన చర్య గా భావించాలి మంత్రి పొన్నం



గోల్కొండ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గోల్కొండ ఏరియా హాస్పిటల్ లో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు , గోల్కోడ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్, వైద్యాధికారులు పాల్గోన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి పక్షాన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయి చెట్లు దేవుడిగా కొలుస్తాం. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. డాక్టర్లు వైద్యో నారాయణ హరి అనే విధంగా కొలుస్తారు. గోల్కొండ ఏరియా హాస్పిటల్ కి వచ్చే వారికి మొక్కలు నాటే అవగాహన కల్పించాలి. ఢిల్లి కాలుష్యం ఐపోతుంది.. అక్కడ నుండి వేరే రాష్ట్రాలకు పోతున్నారు..వాహనాలు నడిపించే పరిస్థితి లేదు. కాలుష్యాన్ని నియంత్రణ చేసుకోకపోవడం వల్ల చిన్న పిల్లల నుండే అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని అన్నారు.

జిల్లా ఇంచార్జి మంత్రి గా రాష్ట్ర ప్రభుత్వం పక్షాన హైదరాబాద్ ను మరో ఢిల్లి కాకుండా హైదరాబాద్ ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే ఇక్కడ మనం చెట్లు నాటాలి. తెలంగాణ మాది అనుకునే ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడడానికి ఒక శక్తిగా పని చేయాలి. అందరు పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటాలి..ప్లాస్టిక్ ను మన దయనందిన జీవితం నుండి దూరం చేయాలి. మొక్కలు పెంచడం మనం దిన చర్య గా భావించాలి.. జన్మదినం లకు ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలని అన్నారు.

# భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం

రాజన్న సిరిసిల్ల వేములవాడ రాజన్న కోడెల గోశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న కోడెలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మృతి విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగింది. పశు సంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారు. 16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారు. వైద్యధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుంది. కోడెల మృతి చాలా కలిసి వేసిందని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే 18 నుండి 20 కోడెలు అనారోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నాయి భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని, చిన్న కోడెలను సమర్పించడంతో ఇబ్బంది తప్పడంలేదు. సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతాం. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో నిర్మించే గోషాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోషాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. కోడె మొక్కు భక్తుల విశ్వాసానికి నమ్మకానికి ప్రతీక. రాజన్న ఆలయం,కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలి. భవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కోడెలను రైతులకు అందజేయడం జరుగుతోంది. మొదటి దశలో సుమారు 1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం. గోశాలలో జరిగే వాటిపై భక్తులు, ఇతరులు ఎలాంటి అపోహాలు పెట్టుకోకుడదు. భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపీ స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడేలకు వ్యాపించినట్లు అధికారులు గుర్తించారు. భక్తులు సమర్పించే నూతన కోడెలను పది రోజుల పాటు క్వారంటెన్ లో పెట్టీ తరవాత మిగితా వాటితో కలిపేలా చర్యలు వుంటాయి.

రాబోవు రోజుల్లో సువిశాలమైన అత్యాధునిక గోశాల నిర్మాణానికి చర్యలు చేపడతాం. రాజన్న భక్తులకు శీఘ్రదర్శనం కల్పించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం.

భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలి. మీరు ఏమైనా సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతాం. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ, మొక్కల పంపిణీ...

జమ్మికుంటతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమాహోత్సవంలో భాగంగా జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ప్రతి సంఘ సభ్యురాలు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటితో చుట్టూ పక్కల, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఒ.దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇన్ స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్ , మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, పరిశుద్య కార్మికులు, హరితహారం సిబ్బంది పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# అశాస్త్రీయంగా అసంబద్ధంగా డీ లిమిటేషన్ ముసాయిదా




కరీంనగర్ నగరపాలక సంస్థను 66 డివిజన్లుగా ప్రకటించిన డీ లిమిటేషన్ ముసాయిదా...పూర్తిగా అశాస్త్రీయంగా అసంబద్ధంగా ఉందని... భారతీయ జనతా పార్టీ పక్షాన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నట్లు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.

కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎంఐఎం పార్టీ లు కక్షపూరితంగా కుట్ర చేసి... బలమైన ప్రతిపక్షం ఉన్నచోట వారు మాత్రమే లబ్ధి పొందడానికి డివిజన్లను విభజన చేశారని మండి పడ్డారు. ప్రజా క్షేత్రంలో కొట్లాడటం చేతకాక...ప్రత్యర్థులను ఎదుర్కోలేక డీ లిమిటేషన్ ప్రక్రియలో కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. కరీంనగర్ లో ఏ ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని...బీజేపి వైపే ప్రజలు ఉన్నారని భావించి ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలకు తెరలేపారని నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ అశాస్త్రీయంగా విడుదల చేసిన డివిజన్ల విభజన ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే ఎంఐఎం అధికారంలోకి వచ్చినట్లేనని మండపడ్డారు. 2005 లో తొమ్మిది మంది ఎంఐఎం కార్పోరేటర్లు గెలిచేలా డివిజన్ల విభజన చేసి... ఎంఐఎం పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. దాని కొనసాగింపుగానే 2025 లో మళ్లీ ఎంఐఎం పార్టీకి మేయర్ పీఠం కట్టబెట్టే కుట్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి డివిజన్ల విభజను అశాస్త్రీయంగా చేయడం జరిగిందని అన్నారు. ఎంఐఎం పార్టీకి కరీంనగర్ కార్పోరేషన్ కట్టబెట్టే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఈ మోసపూరిత చర్యను బారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆక్షేపించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వాతా స్మార్ట్ సిటీకి నిధులు తీసుకోచ్చి గత 5 సంవత్సరాల కాలంలో నగరాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశారని అన్నారు. నగరం సుంధరంగా తయారైందన్న విషయం ప్రజల కళ్లకు కనబడుతుందని తెలిపారు.

ఈ అభివృద్ధిని చూసి నగర ప్రజలంతా... మళ్లీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ఉన్నట్లయితే ఇంగా గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు బీజేపి వైపు చూస్తుంటే... దాన్ని ఒర్వలేక... తట్టుకొక కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీ నాయకులు తెరచాటు ఒప్పందాలు పెట్టుకొని డివిజన్లను అశాస్త్రీయంగా విభజన చేసి నగర ప్రజలను మరో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

స్మార్ట్ సిటీ నిధులే కాకుండా బండి సంజయ్ కుమార్ గత ఐదు సంవత్సరాల కాలంలో అమృత్ పథకంలో రు 132 కోట్ల నిధులతో నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించింది కేంద్ర ప్రభుత్వం చొరవే అన్నారు.అమృత్ 2 పథకంలో విలీన గ్రామాలకు సంబంధించీ రూ 147 కోట్ల నిధులు తెచ్చి ప్రస్తుతం విలీన గ్రామాల ప్రజలకు త్రాగు అందించడానికి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.నగర ప్రజలు పూర్తిస్థాయిలో గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారం నగర పాలక సంస్థకు నిధులు మంజూరు చేయకున్న నగరం ఇంత గొప్పగా అభివృద్ధి చెందింది అంటే అది కేవలం కేంద్ర మంత్రి బండి సజయ్ కుమార్ రే కారణం అని ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సేవలు అందించే కేంద్ర మంత్రిని ఎదో విదంగా సైడ్ ట్రాక్ చేయాలని.... డివిజన్లను అనుకూలంగా చేస్కోని భారతీయ జనతా పార్టని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే నగరపాలక సంస్థ డివిజన్ల డీ లిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా చేశారని మండి పడ్డారు.

కరీంనగర్ లో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా.... ప్రజలకు మెరుగైన సేవలు అంశాలన్నా.... మంచి సౌకర్యాలు కలగాలన్నా.... భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమన్నారు.

ఏళ్ల తరబడి డంపు యార్డు కంపుతో ఇబ్బందులు పడుతూ... అనారోగ్యాలకు గురౌతున్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు సమస్య కూడ భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమౌతుందని తెలిపారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలకవర్గంలో ఏనాడు డంపు యార్డును తొలగించాలనే ఆలోచన చేయలేదని నిప్పులు చెరిగారు. గత కొద్దిరోజుల క్రితమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డంపు యార్డును సమూలంగా ప్రక్షాలన చేయాలని.... కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహార్ లాల్ కట్టర్ తీసుకొచ్చి.... డంపుయార్డు శాశ్వత పరిష్కారం చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుండి డంపు యార్డు ప్రక్షాలన కోసం నిధులు రావడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఎంతో కాలంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ ను గొప్పగా అధునీకరించి.... ప్రజలకు సౌకర్యం కలిగిందంటే దానికి కారణం బండి సంజయ్, భారతీయ జనతా పార్టే కారణం. ఇవన్ని చూసి ఒర్వలేక....కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకొని డివిజన్లను విభజన చేశారని తెలిపారు. అశాస్త్రీయంగా, అసంబందంగా చేసిన డివిజన్ల విభజనను జిల్లా కలెక్టర్, కమిషనర్లు మార్చేందుకు చొరవ తీస్కోవాలని డిమాండ్ చేశారు. ఎక్కడెక్కడైతే కుట్రలకు తెరలేపారో అక్కడ న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా డీ లిమిటేషన్ చేసి ప్రజల ముందు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. అధికారులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలు చేస్తూ.... భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, ఎంఐఎం, పార్టీలు ఎన్ని కుట్టలు చేసిన... అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా... నగర ప్రజల మద్దతుతో బల్దీయాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలకు తెరలు లేపినా... బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కుట్రలు కుతంత్రాలకు తెరదించి డివిజన్ల విభజనను శాస్త్రీయ బద్ధంగా చట్టబద్ధంగా బౌండరీలను, ఓటర్లను పరిగణలోకి తీస్కోని మళ్లీ డీ లిమిటేషన్ ప్రక్రియను చేయాలని డిమాండ చేశారు. డివిజన్ల విభజన విభజన విషయంలో ఎక్కడైతే తప్పులు జరిగాయో వాటి పై భారతీయ జనతా పార్టీ తరుపున జిల్లా కలెక్టర్, కమిషనర్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, రాపర్తి విజయ, వంగల పవన్ కుమార్, కాసర్ల ఆనంద్ కుమార్, దుర్శేడ్ అనుప్, బండ రమణారెడ్డి, తాడేపు చంద్రమౌళి, కొండపల్లి సతీష్, కొలిపాక శ్రీనివాస్, నాయకులు లోకేష్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్రిక్తతకు దారి తీసిన ప్రేమ వివాహం
## రణరంగంగా మారిన పోలీసు స్టేషన్

వరంగల్ కులాంతర వివాహం అక్కడ ఊహించని ఉద్రిక్తతకు కారణమైంది. పోలీస్ స్టేషన్ ఆవరణ రణరంగంగా మారింది.. పోలీసులు చూస్తుండగానే ప్రేమజంటపై దాడి జరిగింది..యువతి బంధువులు పోలీస్ స్టేషన్ నుండి ఆ యువతిని ఈడ్చికేందుకు ప్రయత్నం చేశారు.. కానీ అప్రమత్తమైన పోలీసులు ప్రేమజంటకు రక్షణ కల్పించారు. దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేశారు.. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది..శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన మణిరాజ్ ఒ నితీష అనే యువతి యువకుడు ప్రేమపెళ్లి చేసుకున్నారు.. వారం రోజుల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్న ఈ జంట నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలోని సముద్రాల బాలరాజు అనే వ్యక్తి ఇంట్లో తలదాచుకున్నారు.

విషయం తెలుసుకున్న యువతి బంధువులు సుమారు 50 మంది శనిగరం గ్రామానికి చేరుకున్నారు.. యువతిని అక్కడి నుండి లాక్కెళ్లేందుకు ప్రయత్నం చేశారు. దాంతో ప్రేమజంట నేరుగా నల్లబెల్లి పోలీసులను ఆశ్రయించారు.యువతి కుటుంబ సభ్యులు, యువకుడి బంధువులతో పోలీసులు కౌన్సిలింగ్ చేయడానికి ప్రయత్నించారు ఆ క్రమంలోనే యువతి బంధువులంతా పోలీస్ స్టేషన్ లోకి చిచ్చుకెళ్లారు. ప్రేమ జంటను నల్లబెల్లి పోలీస్ స్టేషన్ నుండి బయటకు ఈడ్చుకొచ్చి స్టేషన్ ఆవరణ లోనే విచక్షణా రహితంగా దాడి చేశారు.యువకుడి పై పొడిగిద్దులు గుద్దుతూ యువతిని లాక్కెళ్లే ప్రయత్నం చేశారు.. ఈ క్రమంలో వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు..దాడికి పాల్పడ్డ పలువురి పై కేసులు నమోదు చేశారు.. ప్రేమజంట మేజర్లు కావడంతో వాళ్లకు కౌన్సిలింగ్ చేసి ఆశ్రయం కల్పించిన పోలీసులు అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## కుప్పంలో దొంగల ముఠా హల్చల్




కుప్పం చిత్తూరు జిల్లా కుప్పంలో దోపిడి దొంగల ముఠా హల్ చల్ చేసింది. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన దోపిడి దొంగలు ముఠా సభ్యుడిని రైల్వే స్టేషన్ లో పోలీసులు అరెస్ట్ చేసారు. గురువారం ఉదయం పుష్ ఫుల్ ట్రైన్ లో బెంగళూరు వెళ్ళేందుకు సిద్ధం అవుతుండగా అరెస్ట్ చేసారు. మిగిలిన నలుగురు గ్యాంగ్ స్టర్స్ ముఠా కోసం ఆరా తీస్తున్నారు. ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. అంతకుముందు కుప్పం పోలీసులకు గ్యాంగ్ స్టర్ లకు మధ్య తంబిగాని పల్లి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా కాల్పులు చోటు చేసుకన్నాయి. ఐదుగురు సభ్యులతో కూడిన గ్యాంగ్ స్టర్స్ ముఠా పరారీ అయింది. ఘటనలో ఒక ముఠా సభ్యుడికి తొడలో బుల్లెట్ గాయామయింది. ఈ నేపథ్యంలో డ్రోన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ తో కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని బెవనపల్లి, చీలే పల్లి, పరమ సముద్రం ప్రాంతాల్లో పోలీసులు జల్లెడ పడుతున్నారు. కుప్పం రెవెన్యూ డివిజన్ పరిధిలో తహశీల్దార్లకు లకు ఎమర్జెన్సీ మెసేజ్ ద్వారా వి.ఆర్. ఏ, వి.ఆర్ వో లను గ్రామాల్లో ఆర్డీవో అప్రమత్తం చేసారు. హిందీ మాట్లాడుతూ, తొడలో బుల్లెట్ గాయంతో చికిత్స పొందుతున్న వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి
## ఎంపీపీ ,ఎండిఓ లు పిలుపు



బ్రహ్మంగారిమఠం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బ్రహ్మంగారి మఠం మండలం ఎంపీపీ వీర నారాయణరెడ్డి , మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి , ఎంపీడీవో వెంగమునిరెడ్డి లు ప్రాంగణంలో మొక్కలు నాటారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని కుటుంబానికి ఒకటి చొప్పున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా మొక్కలు ఎంత బాగా నాటితే ఆ పరిసరాలు బాగుంటాయని మానవులు పీల్చుకునే గాలితోపాటు చెట్లను వదిలేసి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు కాబట్టి మండలంలో ప్రతి కుటుంబం నుంచి ఒక్కొక్క చెట్టును నాటి వాటి పరిరక్షణను కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి, సాంబశివా రెడ్డి, పూజా శివ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్,ప్రిన్సిపాల్ అనూష, సర్పంచ్ సుదర్శన్, ఏపీఓ హరి, ఏపీఎం ఓబులేసు, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, రామ జ్యోతి, దస్తగిరి, జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర, సుధాకర్, నాగయ్య, సూరి , గంగరాజు, ఈశ్వర్ తో సహా సచివాలయ, వెలుగు, కస్తూరిబా , ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జవాను
## కుటుంబానికి కోటి రూపాయల బీమా అందజేత



సిద్దిపేట రోడ్డు ప్రమాదంలో మరణించిన పరంధాములు కుటుంబానికి ఎస్బిఐ శాలరీ ప్యాకేజ్ క్రింద 1 కోటి రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును పోలీస్ కమిషనర్ అనురాధ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ మారుతి అందచేసారు.

గత సంవత్సరం డిసెంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ వర్కోలు పరంధాములు మృతి చెందాడు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజ్ స్కీం కింద 1,00,000,00/- కోటి రూపాయల చెక్కును పరంధాములు కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ ఎస్బిఐ రీజనల్ మేనేజర్ మారుతి వారి బృందం కలసి కమిషనర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్బిఐ రీజనల్ మేనేజర్ మారుతి మాట్లాడుతూ 24 గంటలు విధులు నిర్వహించే పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎస్బిఐ బ్యాంకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ ప్యాకేజ్ శాలరీ ప్యాకేజ్ కింద సంబంధిత బ్రాంచ్ కి వెళ్లి వెళ్లేటప్పుడు మూడు నెలల పే స్లిప్పులు, ఆధార్ కార్డు పాన్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని వెళ్లి అకౌంటును మార్చుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది వారి వారి యొక్క శాలరీ అకౌంట్ ను పోలీస్ శాలరీ ప్యాకేజీలోకి మార్చుకోవాలని సూచించారు. ఏదైనా జరగరానిది జరిగితే కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కొంత తోడ్పాటునిస్తుందని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారుల సిబ్బంది యొక్క శాలరీ పోలీస్ సాలరీ అకౌంట్లోకి మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన డబ్బులను పిల్లల భవిష్యత్తు చదువుల గురించి జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు.

## తెలంగాణ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి
## రాష్ట్ర మంత్రులకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి



మంథని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 50 వేల మందికి పైగా ఉన్న న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ న్యాయవాదుల బృందం వినతి పత్రం అందజేశారు.

ఈ మేరకు గురువారం సాయంత్రం జరగనున్న తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరడం జరిగింది. ఈ మేరకు 50 వేల మంది పైగా న్యాయవాదుల మరియు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న 10 లక్షల వరకు హెల్త్ కార్డులు వెంటనే పునరుద్దరణ చేయాలని, అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు 5వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని,అలాగే నోటరి నోటిఫికేషన్ విడుదల చేయాలని,న్యాయవాదుల కు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న హైకోర్టు ప్రాంగణంలో దివ్యాంగులైన న్యాయవాదులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల చట్టం 2016 మేరకు హైకోర్టు ప్రాంగణంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని,వివిధ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు..ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి పొన్నం రవీందర్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలె నర్సింహా,హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆంటోనీ రెడ్డి , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
## పెళ్లికొడుకుకు తీవ్ర గాయాలు

జగిత్యాల కొండగట్టు వద్ద పెళ్లి బృందం కారును డీ సీ ఏం వ్యాను ఢీకొట్టింది. అందులో ప్రయాణిస్తున్న పెళ్లి కొడుకు మహేష్ తో పాటు ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో రుద్ర (3) చిన్నారి మృతి చెందింది. గాయపడ్డ వారిని జగిత్యాల ఆస్పత్రి కి తరలించారు. మహారాష్ట్ర నాందేడ్ నుండి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు పెళ్లి బృందం బయలుదేరింది. గురువారం పెళ్లి జరుగాల్సి ఉంది. రోడ్డు ప్రమాదంతో పెళ్ళింట విషాదం నెలకొంది.

# ఉరివేసుకొని మహిళా ఆత్మహత్య



**ఆందోల్ నియోజకవర్గం (జూన్ 5 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండలం చౌటకూర్,మండల కేంద్రంలో, నిన్న అనగా జూన్ 4వ తారీఖు నాడు ఉదయం అందాజా, 11 గంటలకు వచ్చిన మరణ సమాచారం మేరకు తెలిసిన విషయం ఏమనగా, ఆందోల్ మండలం సంగుపేట గ్రామం నుండి, కావేరి, వయసు 23, సంవత్సరాలు అను అమ్మాయి చౌటుకూరు గ్రామానికి చెందిన పోచయ్య అనే అబ్బాయిని గత సంవత్సరం అనగా 2024, ఆగస్టులో వివాహం చేసుకొని, చౌటుకూరు గ్రామంలో భర్త తో పాటు, అత్త మామలతో కలిసి నివసిస్తుంది, వివాహ అనంతరం మూడు నెలలకే గర్భస్రావం అయినది, మరియు రెండోసారి కూడా అనగా గత 15 రోజుల క్రితం, మరలగర్భం దాల్చిన విషయం తెలుసుకొని, ఆ విషయమై ఆసుపత్రిలో చికిత్స చేయించుకొనగా, గర్భంలో ఉన్న శిశువుకు హృదయ స్పందన లేదు అని తెలిసి, ఈసారి కూడా గర్భంలో ఉన్న శిశువును తీసివేయాలని తెలుసుకొని, మరియు భర్త అత్తమామలు, ఈ విషయంపై ఇతర వరకట్న విషయాలపై కూడా ప్రతిసారి సూటి పోటీ మాటలు మాట్లాడేవారు, అని భావించి, నిన్న అనగా 4 జూన్ 2025 నాడు, ఉదయం 8:30 గంటలకు ఇంట్లోనే ఫ్యాన్ కు చీర తీసుకొని ఉరివేసుకునగా, బయట నుంచి వచ్చిన భర్త ఇది గమనించి, ఇంటి దర్వాజాను పగలగొట్టి, లోనికి వెళ్లి చూడగా, ఉరి వేసుకున్న విషయం చూసి కిందికి దించి, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి,తీసుకొని వెళ్లగా డాక్టర్ పరీక్షించి, చనిపోయినదని నిర్ధారించారు, ఈ విషయంపై మృతురాలి తల్లి అయిన భూమవ్వ, వయసు 49, సంవత్సరాలు గ్రామం సంగుపేట, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని, పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్, తెలిపారు...

# నిర్దేశిత లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 :** జిల్లాలోని సంక్షేమశాఖకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో సి.డి.పి.ఓ.లు,బాలల పరిరక్షణ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా మహిళ,శిశు,వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమశాఖకు కేటాయించిన నిర్ధేశిత లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు,బాలింతలు, గర్భిణులు,కిశోర బాలికల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 3-5 సంవత్సరాల పిల్లలతో ఆటలు ఆడించాలని, జిల్లాలో 32 మంది సూపర్వైజర్లు ఉన్నారని, ఒక్కొక్కరికి 30 అంగన్వాడీ కేంద్రాలను కేటాయించాలని,ప్రతి రోజు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్లు సందర్శించాలని తెలిపారు. గర్భిణులకు,పసిపిల్లలకు టీకాలు, పిల్లలకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని,అంగన్వాడీ కేంద్రాలలో సామాగ్రి నిల్వలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని,ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఫొటోలతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ తయారు చేయాలని తెలిపారు.అద్దె భవనాలు,మూత్రశాలలు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఆరోగ్య లక్ష్మి పథకాన్ని పకడ్బంధీగా చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన దివ్యాంగుల జాబితా రూపొందించాలని, సఖి కేంద్రం ద్వారా బాధితులకు, సంబంధీకులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాధితులకు త్వరితగతిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అర్హులైన ట్రాన్స్జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో పొందుపరిచిన అంశాలను మహిళలకు వివరించి ఔత్సాహికులను ప్రోత్సహించాలని తెలిపారు.బాలల సంరక్షణకు సంబంధించి రెస్క్యూ ఆపరేషన్స్ ఉన్నందున న్యాయమూర్తులు హాజరవుతారని,పోక్సో బాధితులకు పరిహారం ఇప్పించాలని తెలిపారు. బాల్య వివాహాలు నిరోధించాలని, జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరుగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 :** 2025-26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరానికి గాను మంచిర్యాలకు 33 సీట్లు కేటాయించగా 3వ తరగతిలో 17 సీట్లు,5వ తరగతిలో 8 సీట్లు,8వ తరగతిలో 8 సీట్లు ఉన్నాయని,ఈ నెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని,పూర్తి చేసిన దరఖాస్తుకు బోనఫైడ్, సంబంధిత తహశిల్దార్చే జారీ చేయబడిన కులము, ఆదాయం,నివాసం ధృవీకరణ పత్రములు జతపరిచి ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు,పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థులను ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## వెనుకబాటుతనానికి సంబంధించిన వివరాలు అందించండి

## ప్రభుత్వానికి బీసీ కమిషన్ విజ్ఞప్తి

గురువారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ సమావేశమై వివిధ అంశాల పట్ల సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల వివరాల సేకరణ పై సమీక్ష సమావేశం జరిగింది . ఇందులో భాగంగా గడువులోగా సమాచారం సమర్పించనటువంటి వివిధ శాఖల కార్యదర్శులతో కమిషన్ సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈనెల 9, 10 మరియు 11 తేదీలలో తొలగించబడిన 26 కులాల విషయంలో కమిషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది. సుప్రీం కోర్ట్ కు కమిషన్ నివేదిక సమర్పించాల్సిన అవసరం ఉన్నందున తొలగించిన కులాల విషయంలో కులగణనలో నమోదైన జనాభా మరియు సామాజిక ఆర్థిక, విద్య, వెనుకబాటుతనం వివరాలను అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కమిషన్ నిర్ణయించింది.నిజామాబాద్ జిల్లా తాళ్ళ రాంపూర్ గ్రామంలో గత నెల వెలుగులోకి వచ్చిన బీసీల గ్రామ బహిష్కరణ అంశంలో నిజామాబాద్ కలెక్టర్ సమర్పించిన నివేదికను పరిశీలించి జిల్లా యంత్రాంగం స్పందించిన తీరును కమిషన్ ప్రశంసించింది.కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చవలసిన నలభై కులాల విషయంలో త్వరగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించింది.

# అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 :** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లతో పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.స్వచ్ఛభారత్ పథకం క్రింద బహిరంగ మల,మూత్ర విసర్జనను నియంత్రిస్తూ చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా నిరోధించడం జరిగిందని,ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ క్రింద మంజూరైన నిధులను సద్వినియోగపర్చాలని తెలిపారు.అటవీ ప్రాంతాలలో రహదారులు, అంగన్వాడీ కేంద్రాలు,నీటి ట్యాంక్ల ల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదం కొరకు సమర్పించాలని, ప్రతిపాదనలలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లల బరువు,ఎత్తు, కొలతలు సమయానుసారంగా పరిశీలించాలని,శారీరక, మానసిక ఎదుగుదలను పరిశీలించి లోపాలు గల పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా పౌష్టికాహారం,అవసరమైన మందులు అందించాలని, వార్డు అధికారులు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అవసరాలను గుర్తించాలని తెలిపారు.మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో పన్ను వసూలు 100 శాతం సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పథకం ఫలాలు అందే విధంగా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో మండల స్థాయి కమిటీలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేసి అర్హుల జాబితా, వివరాలను పైస్థాయి కమిటీకి అందించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని,ఇదే విధంగా మున్ముందు మరిన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని,విధులలో నిర్లక్ష్యం,అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 :** జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్దంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీరాజ్, మున్సిపల్,అటవీ, ఆబ్కారీ,నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా,పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు.గౌడ కులస్తులు లబ్ధి పొందే విధంగా చెరువు గట్లు,కెనాల్,ఇతర అవసరమైన ప్రాంతాలలో ఈత,తాటి మొక్కలు నాటాలని,ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు.అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని,ప్రహారీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్.పోడు భూములు, షెడ్యూల్డ్ తెగలు-అటవీ శాఖ మధ్య వివాదాస్పద భూములలో జాతీయ వెదురు పథకం క్రింద వెదురు మొక్కలను నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా రైతులకు, అటవీ శాఖకు లాభదాయకమని తెలిపారు. జాతీయ వెదురు పథకం క్రింద జిల్లాకు 50 ఎకరాలలో వెదురు మొక్కల పెంపకం లక్ష్యంగా కేటాయించడం జరిగిందని, ఎకరానికి 160 మొక్కలు నాటవచ్చని, 3 సంవత్సరాలలో చేతికి వస్తాయని,భూసారం పెంపొందించడానికి, ఆర్థికంగా లాభం పొందేందుకు ఈ పథకం లాభదాయకమని అన్నారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు,పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,అటవీ,ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉ ద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్టమైన చర్యలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 05 :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల ఈ.వి.ఎం. గోదామును ప్రత్యేక ఉపపాలనాధికారి డి.చంద్రకళ,ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్,వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ ఈ.వి.ఎం. గోదాములో బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వి.వి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రిని భద్రతపరిచి నిరంతరం పరిరక్షించడం జరుగుతుందని, త్రైమాసిక పరిశీలనలో భాగంగా అధికారులు,పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు.సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని,భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 05 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని రాజుగూడ గ్రామపంచాయతీ జైతుగూడ గ్రామానికి చెందిన మార్నేని భీమక్క5రోజుల క్రితం చనిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రుపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ వైస్ ఎంపిపి ఆకుల రాజేందర్ అందించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్సుకొల్ల లచ్చుపటేల్,మాజీ ఉపసర్పంచ్ లు పుట్టపాక తిరుపతి,బట్టు రాజయ్య నాయకులు అడాయి శంకర్,కంది రవి,గొల్ల సత్తయ్య,సాదిక్,కమ్మరి బీ. వ ం య ్య , చి న్న రా జ ం , శ్రీ ని వా స్ , అరవింద్,రాజం,నానయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 05 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని రాజుగూడ గ్రామపంచాయతీ జైతుగూడ గ్రామానికి చెందిన మార్నేని భీమక్క5రోజుల క్రితం చనిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రుపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ వైస్ ఎంపిపి ఆకుల రాజేందర్ అందించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్సుకొల్ల లచ్చుపటేల్,మాజీ ఉపసర్పంచ్ లు పుట్టపాక తిరుపతి,బట్టు రాజయ్య నాయకులు అడాయి శంకర్,కంది రవి,గొల్ల సత్తయ్య,సాదిక్,కమ్మరి బీ. వ ం య ్య , చి న్న రా జ ం , శ్రీ ని వా స్ , అరవింద్,రాజం,నానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యం శ్రీరంగం పుట్టినరోజు వేడుకలు..




**కూకట్పల్లి (ప్రజబలం ) జూన్ 06 :**కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణి చేసారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు అర్షద్ సోను,ఎన్ ఎస్ యు ఐ నాయకులు సూర్య ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అతిథులుగా ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం హాజరై కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, విజయ లక్ష్మి, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందీగా బాలనరసింహ, మాదారి శ్రీను, తిరుపతయ్య, నరేష్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, గణేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాశెట్టి ప్రభాకరావు, బాణాల వెంకటేష్, చారి, మైసయ్య, బాలరాజు, నరేష్, అరుణ్ గౌడ్, భారతి, శంకర్ నాయక్, బాలకృష్ణ, అనిల్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, పవన్, జిబిన్, అంజి, పారిశుద్ధ కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి.

### స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్.

### ముగిసిన సిపిఎల్ -3, విజేతలకు బహుమతుల ప్రధానం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి,( ప్రజాబలం ),** గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎల్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరకంగా ధృఢంగా ఉండడానికి క్రీడలు దోహదపడుతుందన్నారు. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని అన్నారు. అనంతరం బహుమతుల దాత మర్రి రమేష్, క్రీడ నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవుల తరలింపు

## అడ్డుకున్న బజరంగ్దళ్ కార్యకర్తలపై దాడి





**అందోల్ నియోజకవర్గంలో ప్రతినిధి (జూన్ 05 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అక్రమంగా గోవులను తరలిస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న, గోసంరక్షకులు బజరంగ్దళ్ కార్యకర్తలు, సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతం నుండి, ఓ ప్రైవేట్ డీసీఎం వాహనంలో గోవులను తరలిస్తున్న వాహనాన్ని, అడ్డుకోవడానికి ప్రయత్నించగా, ఒక వర్గం వారు దాడి చేసిన సంఘటన అమానుషమని, బజరంగ్దళ్ కార్యకర్తలు తెలిపారు, గోవుల అక్రమ తరలింపు పై 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం తెలుపగా, అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల శివారులో, డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న గోసంరక్ష సేవకులపై రాత్రి ఒక వర్గానికి చెందినవారు,పథకం ప్రకారం దాడి చేయగా రజినీకాంత్, ప్రశాంత్,లు తీవ్ర గాయాలకు గురికాగా, సమాచారం తెలుసుకున్న జోగిపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, తన బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని, గోసంరక్షకులు ప్రశాంత్, రజినికాంత్,లకు గాయాలు కాగా, వెంటనే చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, అక్రమంగా గోవులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని, జోగిపేట పోలీస్ స్టేషన్ కు తరలించి, దాడి చేసిన ఒక వర్గంకు చెందిన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠిన చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని, బజరంగ్దళ్ కార్యకర్తలు తెలిపారు, జోగిపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని బజరంగ్దళ్ కార్యకర్తలు పరామర్శించారు....

## రాజన్న కోడెల కోసం ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి,

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలోని కోడెలను ఉచితంగా పొందుట కోసం రైతులు, ప్రజలు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మొదలుకు సంబంధిత ధ్రువ పత్రాలతో జిల్లా వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

జియో ట్యాగింగ్, వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా, పక్కాగా చూసుకోవాలనే అని పేర్కొన్నారు.

## పేదింటి కల సహకారం దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** పేదింటి కలను సహకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.

అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల పక్షపతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని వకలాభరణం శ్రీనివాస్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేద ప్రజలను గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన నూకలమర్రి గ్రామంలోని పోతు పద్మ, మల్యాల అనూష, తర్ర పద్మ, తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గత పది సంవత్సరాలలో మాకు ఎలాంటి న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇది పేదల ప్రభుత్వం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు , వేములవాడ మండల రూరల్ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ కు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మరియు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి పరశురాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ మండలాధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్, గ్రామ కార్యదర్శి రమ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొత్తూరు నరసయ్య, పొట్ల మధు, దొంతుల సంజీవ్, మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్ కుమార్, నాయకులు నాగుల మల్లయ్య, సామల్ల రాజు, పొత్తూరి సంపత్, బొడ్డు ప్రశాంత్, రోమాల బక్కయ్య, పింగల్, గణేష్, సుధీర్, ప్రశాంత్ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలలో కోడెలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

**షెడ్ల నిర్మాణ పనులు, కోడెల ఆరోగ్య పరిస్థితి పరిశీలన.**
**గోశాలలో పనిచేయుటకు సిబ్బంది నియామకానికి చర్యలు.**
**పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవల వివరాల సేకరణ.**
**గోశాల పరిసరాలు స్వయంగా తిరిగి పరిశీలించిన కలెక్టర్.**
**కోడెలకు అందిస్తున్న దాన, పచ్చి గడ్డి పరిశీలన.**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేక పర్యవేక్షణ.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులు ఆదేశించారు. తిప్పాపూర్ లోని గోశాలను గురువారం ఉదయం ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల ఆవరణలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు అదనంగా సిబ్బందిని నియమించుటకు ఉద్యోగ ప్రకటన జారీ చేశామని, కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని, పక్క ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయించాలని పేర్కొన్నారు. కోడెలకు అందిస్తున్న వైద్య చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

గోశాలలో నిర్వహిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను స్వయంగా తిరిగి పరిశీలించి, గోశాల ఆవరణలో ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, కోడెలకు మెరుగైన దాన, పచ్చి గడ్డి, తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలు రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పశు వైద్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాల విక్రయం జరపాలి. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

**స్టాక్, సేల్స్ రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలి.**
**సేల్స్, స్టాక్ రిజిస్టర్ లలో తేడా ఉన్న శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారి.**
**రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి.**
**నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం.**
**వేములవాడ పట్టణంలోని ఎరువుల, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జిల్లాలో ఎరువులు, విత్తనాలు నిబంధనల ప్రకారం విక్రయించాలని సంబంధిత అధికారులను, విక్రయ దారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణంలోని హనుమాన్ ఎంటర్ప్రైజెస్ విత్తనాలు, శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు %ఙ% విత్తనాల విక్రయ దుకాణాలను, గోదాములను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పట్టణంలోని దుకాణాలలో విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువుల దుకాణంలోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదామును తనిఖీ చేయగా రిజిస్టర్ల ప్రకారం గోదాంలో ఎరువులు లేనట్టు గమనించి సదరు దుకాణంలో అమ్మకాల నిలిపివేతకు నోటీసు జారీ చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరు నోటీసులకు సరియైన సంజాయిషీ సమర్పించని యెడల ఆ షాప్ ను సీజ్ చేయవలసిందిగా వ్యవసాయ అధికారులు ఆదేశించారు.

నకిలీ విత్తనాలు, ఎరువుల అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని, దుకాణ యజమానులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలి సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 05 ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో గురువారం నాడుభూ భారతి-2025 రెవెన్యూ సదస్సు నిర్వహించారు,భూ సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి పరిష్కారం మార్గం చూపనున్నారు, ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమాన్ని సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి ప్రారంభించారు, అనంతరం రామ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వారి భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలి అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరస్వతీ,ఎంపీడీవో లక్ష్మీ,డిఈ మాధవ రెడ్డి,ఏఈ రేష్మ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న,ఒగ్గు శ్రీనివాస్ ఆరూరు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ మధు,గ్రామపంచాయతీ సెక్రటరీ,మేదరి విటల్, మానయ్య,సదాశివుడు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

బెంగళూరు జూన్ 5:బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట ఘటనపై హైకోర్టు విచారణ కొనసాగుతుంది. ఈ ఘటనను కర్నాటక హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. మధ్యాహ్నం 2:30 గంటలకు హైకోర్టులో విచారణ జరుగుతోంది. అన్ని వివరాలతో నివేదికఇవ్వాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశించింది. చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాటకు దారితీసిన కారణాలపై ఇంకా పోలీసులు స్పష్టతకు రాలేదు. ఊహించని ఘటనలో 11మంది చనిపోయారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధ్యులు ఎవరో ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ప్రస్తావించలేదు. విషాద ఘటనపై 15 రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పోలీసులకు ఆదేశించారు. 18 సంవత్సరాల తరువాత ఐపిఎల్ కప్ సాధించడంతో ఆర్‌సిబి జట్టు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించడంతో చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట జరగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా 50 మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.

## రాజన్న గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.**
**పాల్గొన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పశువైద్యాధికారులు.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో గత వారం రోజులుగా సుమారుగా 30 కోడెలు మృత్యువాత పడ్డ విషయం సుపరిచితమే, ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం రోజున గోశాలను సందర్శించి పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొన్ని రాజన్న గోశాలలో కోడెలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమన్నారు.

ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మరణాల విషయాన్ని వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగిందన్నారు.

పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

సీజనల్ వ్యాధులు వర్షాకాలంలో రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారన్నారు.

16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు.



వైద్యాధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలతో గోవులకు పచ్చి గడ్డి , ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుందన్నారు.



కోడెల మృతి చాలా కలిసి వేసింది, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఇప్పటికే ఇంచుమించు 18 నుండి 20 కోడెలు అనారోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరువని వాటిని, చిన్న లేగలను సమర్పించడంతో కొద్దిగా ఇబ్బంది కలుగుతుందని పశు వైద్య అధికారులు చెప్పడం జరిగిందన్నారు.

త్వరలో సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని మోహినాబాద్ లో నిర్మించే గోశాల తరహాలో విశాలమైన గోశాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని తెలిపారు.

కోడె మొక్కు రాజన్న భక్తుల విశ్వాసానికి, నమ్మకానికి ప్రతిక అన్నారు.

భవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుంది అన్నారు.

కోడెలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి దశలో సుమారు1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. రాజన్న భక్తుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కాపాడుతామన్నారు. గోశాలలో జరిగే వాటిపై భక్తులు, ఇతరులు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదు అన్నారు.

భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపి స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడెలకు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు అన్నారు.

భక్తుల సమర్పించిన నూతన కోడెలను పది రోజుల పాటు క్యారంటైన్ పెట్టి తర్వాత మిగతా వాటితో కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజులలో సువిశాలమైన అత్యాధునిక గోశాల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు.

రాజన్న భక్తులకు శీఘ్రదర్శం కలిగించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలి అన్నారు.

ప్రతిపక్షాలు ఏమైనా సూచనలు, సలహాలిస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతామన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల, కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారుల, ఉద్యమ కళాకారుల సమస్యలపై ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పొలిటికల్ అఫైర్స్ కమిటీ మరియు డిలిమిటేషన్ కమిటీ మెంబర్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రము అందజేయడం జరిగింది. అనంతరం ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆదేశము మేరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమకారుల, ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 6 గ్యారంటీ ల హామీలలో హామీ ఇవ్వడం జరిగింది. ఆ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ కళాకారుల ఫోరం ( టి యు ఎఫ్ ) కాంగ్రెస్ పార్టీ విజయానికి ముఖ్యపాత్ర పోషించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ, ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను, కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలని, సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లలో, రాజీవ్ యువ వికాస్ పథకంలో 20% కోట కళాకారులకు, ఉద్యమకారులకు కేటాయించాలని, తెలంగాణ ఉద్యమకారుల, కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, తెలంగాణ సాంస్కృతిక సారధిలో కళాకారులకు 1000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, వినతి పత్రంలో ప్రభుత్వ విప్ కు సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజేస్తానని, ఉద్యమకారులకు, కళాకారులకు నా వంతు పూర్తి సహకారాలు, సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, కళాకారుల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, కళాకారుల ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య, హనుమకొండ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్, వేములవాడ నృత్య కళాకారుల ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, ఎర్ర రవి రాజా, మామిళ్ల సత్తయ్య, దొంగరి లక్ష్మీరాజం, పుల్కం లచ్చయ్య, నేరెళ్ల ముత్యం గౌడ్, సిహెచ్. నాగరాజు, భూత అంజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

### భూభారతి రెవెన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి జూన్ 5 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక అధ్యయనాలు సమీక్షలు జరిపి కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతుల భూవివాదాల పరిష్కారానికి, మరియు ఈ చట్టం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు కామేపల్లి మండలం బండిపాడు రాయి గూడెం రిక్కితండ రెవిన్యూ పరిధిలో జరిగిన భూభారతి రెవిన్యూ చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సమస్యల కొరకు తీసుకువచ్చిన ధరణి చట్టం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటి స్థానంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి, కొత్తగా భూభారతి చట్టాన్ని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి తీసుకొచ్చిందని, దీనివలన భూ వివాదాలు సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి, కొన్ని దశాబ్దాలుగా పెండింగులో ఉన్న గ్రామకంఠం సమస్యలు కూడా ఈ చట్టంతో శాశ్వతంగా తీరనున్నాయని, పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించడం జరుగుతుందని, ప్రతి వ్యక్తికి ఉన్నట్లే వారి భూమికి ఆధార్ నెంబర్ లాగా భూధార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్త పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వేనెంబర్ కు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ప్రతి నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా ట్యాగింగ్ వేసి భూమి సరిహద్దుల్ని కూడా నిర్ణయించే అవకాశం ఉందని,



దీనివలన భూమి ఆక్రమించబడటం గానీ, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడం గాని కి కూడా ఎలాంటి అవకాశం ఉండదని చట్టం యొక్క ప్రయోజనాలను వివరించారు. మీ దగ్గరకు వచ్చిన అధికారులకు భూమికి ఎలాంటి సమస్యలు ఉన్నా దరఖాస్తులు ఇవ్వాలని, పరిష్కారం కేవలం 60 రోజులలో లభిస్తుందని, గతంలో ఏర్పడిన ధరణి చట్టం కొంతమందికే ప్రయోజనం చేకూర్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పారదర్శకంగా, శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీయుద్దీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీను, రైతులు గుగులోతు రవి ఉబ్బని నాగార్జున చిన్న పోయిన కృష్ణ సత్తి చిట్టిబాబు, ఉబ్బని ప్రసాదు చిన్న పోయిన సత్యం కానబోయిన వెంకట్ రాములు శివుడు తదితర రైతులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ గంగాభవాని పార్వతి రాజరాజేశ్వరుని కళ్యాణం

### గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

### కళ్యాణం లో పాల్గొని, దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### కళ్యాణాన్ని తిలకించి తరించిన భక్తులు




**వేములవాడ టౌన్ ( జూన్ -05 ప్రజా బలం దినపత్రిక)** వేములవాడ పట్టణంలోని మూలవాగులో కొలువైన శ్రీ గంగాభవాని దేవాలయంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ గంగా భవాని పార్వతి రాజరాజేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి అమ్మవారికి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం గంగమ్మ తల్లికి కళ్యాణం తో పాటు బోనాలు సమర్పించి ఈ ప్రాంత ప్రజలందరూ పాడిపంటలతో ఆరోగ్యంతో ఉండాలని వర్షాలతో నీటి ఎద్దడి లేకుండా చూడాలని గంగపుత్రులు మొక్కును చెల్లించుకున్నారు. ఈ కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలందరికీ మంచి జరగాలని వర్షాలతో పంటలు సమృద్ధిగా కురవాలని గంగాభవాని తల్లి దయతో వేములవాడ పట్టణ అభివృద్ధికి నేను సిద్ధంగా ఉన్నానని, గంగమ్మ గుడి కి వెళ్లే రహదారి బాగోలేదని, బ్రిడ్జి నిర్మాణానికి కట్టుబడి ఉన్నానని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని హామీ ఇచ్చారు. గుడి చుట్టూ మురుగునీరు చేరుతుందని ఆ మూర్గునీరును తరలించే దిశగా, ఏర్పాట్లు చేపట్టామని త్వరలోనే ఆ ప్రక్రియ కూడా పూర్తవుతుందని, గంగాభవాని గుడికి



వచ్చే భక్తులకు గంగపుత్రులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గంగా భవాని కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన గంగపుత్ర కుల బాంధవులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గంగపుత్ర సంఘం నాయకులు సకల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర పరీషయ్య, సొసైటీ సంఘం అధ్యక్షులు పంపరి శంకర్, కూర దేవయ్య, పంపరి దేవయ్య, పంపరి అశోక్, కూర పరీషయ్యా, పూస రమేష్, కూర లక్ష్మణ్, పంపరి గోపాల్, పంపరి అంజయ్య, కూర అనిల్, దివిటి శంకర్, దివిటి గణేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ మొక్కలు పంపిణీ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 5**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమహోత్సవంలో భాగంగా జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ప్రతి సంఘ సభ్యురాలు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటితో చుట్టూ పక్కల, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణ రక్షించాలని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఓ దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్,మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, పరిశుద్య కార్మికులు, హరితహారం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పర్యవరణాన్ని పరిరక్షించుకోవాలి

### జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 5** ప్రకృతి,పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ అన్నారు.కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ప్రకృతి పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరాన్ని "ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ" సంవత్సరంగా నిర్ణయించారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలన్నారు. ప్రకృతి పర్యావరణం పైనే మానవ మనుగడ నెలకొందన్నారు. పర్యావరణ సమతౌల్యం లోపిస్తుండడం వల్ల ప్రకృతి వైపరిత్యాలు సంభవిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.ఓదెలు కుమార్, సైన్స్ విభాగాల అధ్యాపకులు డా.కె.గణేష్,సి.రాజకుమార్, వి.కిరణ్ కుమార్, మమత, సాయికుమార్, అరుణ్ రాజ్ రమేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలు BC SC ST లవి, బోగాలు రెడ్డి, రావులవి.. BC SC ST- JAC



నేడు(05.06.2025) గన్ పార్క్ దగ్గర BC SC ST - JAC ఆధ్వర్యంలో BC SC ST JAC రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ ఆదేశాల మేరకు ... "ఇది తెలంగాణ BC,SC, ST అమర వీరుల స్తూపం" అని రాయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు అయింది మొత్తం BC,SC,ST ప్రజలు, కానీ భోగాలు అనుభవిస్తున్నది రెడ్డి, రావులు.ఈ నిజాన్ని రాస్తే కూడా జీర్ణించుకోలేని ఈ తెలంగాణ అగ్రకుల పాలన వ్యవస్థ అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో JAC రాష్ట్ర కో -కన్వీనర్స్ తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, రాసాల వినోద్ యాదవ్ మరియు JAC రాష్ట్ర నాయకులు దాసోజు లలిత, రాజ్ కమల్, బింగి రాము యాదవ్, కార్తీక్ ఏకలవ్య జిల్లా నాయకులు లింగస్వామి మహారాజ్, సైదులు, భవాని,హర్ష, సురేష్, నర్సింగ్ మహారాజ్, శివ మహారాజ్, గణేష్, ప్రవీణ్ కుమార్, వేంకార్, బాబు మహారాజ్, పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 05 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. స్టేషన్లో పలు రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిపి సార్ మాట్లాడుతూ... పిటిషన్లను పెండింగ్ లో పెట్టకూడదని, పని నిమిత్తం స్టేషన్ కు వచ్చిన సదర్శకులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. డిసిపి వెంట సిఐ రమణ మూర్తి, ఎస్సై జి సురేష్ ఉన్నారు.

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు.. ఏడుగురు మృతి

న్యూ ఢిల్లీ జూన్ 5 : దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. 24 గంటల్లోనే 1,238 కొత్త కరోనా కేసులు నమోదుకాగా ఏడుగురు మృతి చెందారు. భారత్‌లో ప్రస్తుతం 4,866 యాక్టివ్ కేసులున్నాయని పేర్కొన్నారు. కరోనాతో మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీలో ఇద్దరు, కర్నాటకలో ఇద్దరు చనిపోయారు. చాపకింద నీరులా దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ మళ్లీ విస్తరిస్తోంది. అనంతపురం జిల్లాలో తొలి కరోనా కేసు నమోదైంది. పాతూరుకి చెందిన ఓ మహిళకు కరోనా వైరస్ సోకగా ఆస్పత్రిలో చేర్చాలని వైద్యుల సూచించారు. హోమ్ ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు సదరు మహిళ చెప్పింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com